

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 4, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## బీఆర్ఎస్ పార్టీకి.... బిగ్‌షాక్..!




16 పేజీలో

**మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య రాజీనామా..!**
**కేసీఆర్‌కు పంపిన రాజీనామా లేఖ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్‌పార్టీకి వరుస షాక్‌లు తగులు తున్నాయి.. ఆ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, డీసీబీసీ అధ్యక్షులు, జడ్పీ,

# పక్క.... చూపులు

- లీడర్, కేడర్‌కు హైకమాండ్ దూరమైందని ఆరోపణ
- గులాబీ నేతలో మొదలైన టెన్షన్
- బీఆర్ఎస్ నేతలు జంపులకు రడీ
- ఎమ్మెల్యే రాజయ్య రాజీనామా
- అదే దారిలో మరికొద్దిమంది నేతలు
- పార్టీలో ప్రయారిటీ ఇవ్వడం లేదని అసంతృప్తి



*వరంగల్, ప్రభాతవార్త :*
బీఆర్ఎప్ నేతలు పక్కచూపులు చూస్తున్నారు. కారుని వీడేందుకు సిద్ధమవుతున్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు అతిపెద్ద సవాలును ఎదుర్కొంటున్నది. ఇంతకాలం హైకమాండ్ ఆదేశమే శిరోధార్యంగా ఉన్న ఫంక్షనింగ్ ఇప్పుడు అదుపుతప్పుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓట మిని లోక్‌సభ ఎన్నికల ద్వారా పూడ్చుకోవా లనుకుంటున్న అధిష్టానం జిల్లా నాయ కత్వంపై జిల్లా లీడర్లు, కేడర్ తీవ్రస్థాయిలో అసంతృప్తి, అసమ్మతిని వ్యక్తం చేస్తున్నారు. అలాగే పార్టీలో తగినంత ప్రధాన్యత ఇవ్వడం లేదని తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. దీంతో కొందరు ముఖ్య నేతలు పార్టీ వీడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్‌కు రాజయ్య గుడ్‌బై**
తెలంగాణ తొలి డిప్యూటీ సీఎం, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. గత ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ టికెట్ దక్క పోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు....

వివరాలు 2 లో..

2 లో..

వివరాలు 16 లో..

## జాతర పనులపై ..... రాజీ పడేది లేదు

- భక్తులకు ఏ లోటు లేకుండా ఏర్పాట్లు ఉండాలి
- జాతర పరిసరాలు ప్లాస్టిక్ రహితంగా ఉండాలి
- మహాజాతర పోస్టర్‌ను ఆవిష్కరణ చేసిన మంత్రి, పంచాయతీరాజ్ డైరెక్టర్
- గుడ్డ సంచులను మాత్రమే వాడే విధంగా భక్తులకు అవగాహన కల్పించాలి
- జాతర రోడ్లపై చీపుర్లతో ఊడి ఆశ్చర్యపడిరిన మంత్రి సీతక్క
- అన్ని శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహణ
- ట్రాఫిక్ నియంత్రణ ఖచ్చితంగా అమలు చేయాలి
- మంత్రి సీతక్క, పీఆర్ రాష్ట్ర డైరెక్టర్ హనుమంతరావు

2 పేజీలో





*మేడారం, ప్రభాతవార్త :*
జాతర పనుల్లో ఎక్కడ రాజీ పడేది లేదని, అన్ని శాఖల అధికారులకు ఆదే శించారు. పనులు వేగవంతం చేయాలని పదే పదే చెపుతున్నామని సీతక్క అన్నారు. మేడారంలోని హరిత





## ప్రజల్లో సమతా స్ఫూర్తిని... నింపాలి

● త్రిదండి చిన్నజీయర్ స్వామి

*వరంగల్, ప్రభాతవార్త :*
సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి సమతా స్ఫూర్తిని నింపాలని త్రిదండి శ్రీరామన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి పిలుపునిచ్చారు. వికాసతరంగణి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో సమాతా దీక్షలో భాగంగా నగర సంకీర్తన అనంతరం శనివారం సీకేఎం కళాశాల మైదానంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20 నుంచి మార్చి1వ తేదీ వరకు జరగనున్న శ్రీరామనుజ జీయర్ సమతా స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు 'సమతా కుంభ్ -2024' పేరిట ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈనెల 27వ తేదీ వరకు అందరం సమతా యాత్ర- సమతా దీక్ష నిర్వహించ నున్నామని చెప్పారు. దీక్షలో పాల్గొని సమాతా దీక్షను విజయవంతం చేయాలని కోరారు. సమతా అనే రూపానికి ప్రతి రూపం రామానుజులని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని

## లిక్కర్ రాణి........ కల్వకుంట్ల కవిత



**బీజేపీ వాళ్ల కాళ్లు మొక్కింది నిజం కాదా..**
**ఎమ్మెల్సీ కవితపై మంత్రి కొండా సురేఖ ఫైర్**

*వరంగల్, ప్రభాతవార్త :*
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ రాణిగా పేరుగాంచారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. వరంగల్ ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రియాంక గాంధీపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా తీవ్రంగా స్పందించారు. భద్రాద్రి శ్రీరాములు వారి కల్యాణానికి కేటీఆర్ కొడుకు హిమాన్ష

## పదో తరగతిలో.... వందశాతం ఉత్తీర్ణత కృషిచేయాలి

సబ్జెక్టుల వారిగా నాణ్యతతో కూడిన విద్య అందించాలి
-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



2 లో..

# పక్క చూపులు

మొదటి పేజీ తరువాయి

గత ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ టికెట్ దక్కపోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. అక్కడ కడియం శ్రీహరి పోటీలో నిలిచి గెలుపొందారు. అప్పటి నుంచే అసంతృప్తిలో ఉన్న రాజయ ఇప్పుడు పార్టీ వీడారు. వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీకి అవకాశం ఇవ్వాలని ఇటీవల బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. అయితే అటువైపు నుంచి సానుకూల స్పందన రాక పోవడంతో పార్టీ వీడాలని నిర్ణయించు కున్నారు. పార్టీకి ఎంతో సేవ చేసినా గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈనెల 10వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఆయన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా మరికొంత మంది ముఖ్య నేతలు కాంగ్రెస్ వైపు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఓటమి చెంది..జిల్లా పార్టీ జిలా అధ్యక్షుడిగా పని చేస్తున్న నేత కాంగ్రెస్ ఎంపీ సీటు ఆశిస్తున్నారు. ఆ దిశగా తమ గాడ్‌ఫాదర్లతో ప్రయ త్నాలు చేస్తున్నట్లు తెలు స్తోంది. గ్రీన్ సిగ్నల్ వస్తే జంప్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడని తెలుస్తోంది.

**మళ్లీ ఎదురుదెబ్బ తప్పదా ?**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లోక్‌సభ ఎన్నికలు అగ్ని పరీక్షగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే మరోసారి ఎదురుదెబ్బ తప్పదనే అభిప్రా యాలు ఆ పార్టీ నేతల నుంచి వ్యక్తమ వుతున్నాయి. పదేళ్లగా ఆడిందే ఆటగా ఉన్నా.. ఇప్పుడు మాత్రం పలువురు ముఖ్య నేతలు ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. అలాగే జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో లీడర్ల, కేడర్ మధ్య భిన్నాభిప్రాయాలు, ఘర్షణలు ఉన్నా యంటూ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించు కునే నాథుడు లేరని ముఖ్య నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆ నేతలు పార్టీ వీడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు వారు పార్టీ వీడకుండా రాష్ట్ర నాయకత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

# ప్రజల్లో సమతా స్ఫూర్తిని నింపాలి

మొదటి పేజీ తరువాయి

నగర సంకీర్తన అనంతరం శనివారం సీకేఎం కళాశాల మైదానంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20 నుంచి మార్చి1వ తేదీ వరకు జరగనున్న శ్రీరామనుజ జీయర్ సమతా స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు 'సమతా కుంభ్ –2024' పేరిట ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈనెల 27వ తేదీ వరకు అందరం సమతా యాత్ర- సమతా దీక్ష నిర్వహించనున్నామని చెప్పారు. దీక్షలో పాల్గొని సమతా దీక్షను విజయవంతం చేయాలని కోరారు. సమతా అనే రూపానికి ప్రతి రూపం రామానుజులని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బచ్చు రాధాకృష్ణ, డాక్టర్ బచ్చు మురళీకృష్ణ, శఠకోపాచార్య, సభ్యులు తిరుమల్‌రావు, వసంత తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత కృషిచేయాలి

మొదటి పేజీ తరువాయి

*కలెక్టరేట్ (మట్టెవాడ), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధమవ్వడంపై ప్రభుత్వ యాజమాన్య ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి పరీక్ష నిర్వహణకు సంబంధించి తగు సూచనలు, సలహాలు చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రధానోపా-ధ్యాయులు పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యా ర్థులను సబ్జెక్టుల వారిగా ప్రత్యేక తరగతుల ద్వారా నాణ్యమైన, గుణాత్మక విదయను అందించినప్పుడే ఫలితాలు సాధ్యపడుతాయని అన్నారు. గత సంవత్సరంలో జిల్లా 92శాతం సాధించిందని, అందులో భాగంగానే ఈసంవత్సరం వందశాతం ఫలితాలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో అర్బన్ మండలాలు వరంగల్, ఖిలావరంగల్, గీసుకొండ, నర్సంపేట తక్కువ ఉత్తీర్ణత సాధించాయని, ఆయా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులతో మమేకమై ఉత్తమ విద్యాబోధన నిర్వహించాలన్నారు. విద్యార్థుల్లో విద్య నైపుణ్యాలు పెంపొందించాలని, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు, ప్రత్యేక టెస్టులు కండక్ట్ చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలకు సాధించవచ్చని తెలిపారు. ప్రత్యేక తరగతులు నిర్వహించే విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

**-కీర్తి ప్రసన్నను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి..:**

ఉప్పరపల్లి ఖ్యాతిని ఢిల్లీకి తీసుకెళ్లిన కీర్తి ప్రసన్నను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. అరంతరం వీర్ గాథా విజేత కీర్తి ప్రసన్నను కలెక్టర్ ఘనంగా సన్మానించి మాట్లాడారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జడ్పీ పాఠశా లలో వీర్‌గాథ విజేత కాసాని కీర్తి ప్రసన్న విద్యార్థిని చక్కగా గైడ్‌చేసిన ఈచర్ కె.మాధవిలను అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తలుచు కుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. అనంతరం విద్యార్థుల మోడల్ పర్యావరణ జిల్లా పరిషత్ నిర్వహణ



కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈఓలు సత్యనారాయణ, రంగయ్య, విజయ్‌కుమార్, రత్నమాల, డీఎస్ఓ శ్రీనివాస్, ఏఎంఓ సారయ్య, కోఆర్డినేటర్ సుధీర్‌బాబు, వీర్‌గాథా నోడల్ ఆఫీసర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్, జిల్లా రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలాజీ రావు, ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతర పనులపై రాజీ పడేది లేదు

మొదటి పేజీ తరువాయి

హోటల్‌లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. 9 శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను నివేదికల ఆధారంగా తెలపాలని సూచించారు. జాతర 20 రోజులే ఉంది. భక్తులు ఇప్పటికే లక్షలాది మంది వస్తున్నారు. ముఖ్యమైన శాఖల అధికారులు చేపట్టిన పనుల్లో ఎక్కడ లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. జాతర ప్రారంభమైన సమయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లు అయితే బాగుండదు అని అన్నారు. ఇప్పటికైనా పనుల్లో నాణ్యత పాటించాలి. ఇతరులు ఆలోచించకుండా ఉంటేనే బాగుంటుంది. గత అనుభవాలను పరిగణలోకి



తీసుకుని అధికారులు పనిచేయాలని సూచించారు. ఐటిడిఏ పీవో అంకిత్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీపీవో, నలుగురు అధికారుల పర్యవేక్షణలోనే పనులు అవుతున్నాయి. జాతర పరిసరాలలో ఏమైనా తేడా ఉన్నట్లు నాణ్యత లేదని తెలిస్తే ఆ శాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

**-ఈ సారి జాతర పేరు తెచ్చుకునే విధంగా ఉండాలి**

ఈ సారి జాతర పనులు జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని, పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ ఎం.హనుమంతరావు సూచించారు. గతంలో జరిగిన జాతర పనుల వలెనే కాకుండా ఈ సారి బాగుండాలని ఆదేశించారు. అధికారులంతా చురుకుగా పనిచేస్తున్నారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇదే విషయం తెలిసిందని, హైద్రాబాద్‌లో నిర్వహించిన సమీక్షలో వెల్లడైంది. అదేవిధంగా పనులు ఉండాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతర మంచిగా పేరు ఉన్నట్లయితే మళ్ళొచ్చే జాతరకు ఎక్కువ నిధులను ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. అన్ని శాఖల్లో అనుభవజ్ఞులైన అధికారులు ఉన్నారు. పనులు కూడా అదేవిధంగా ఉంటే బాగుంటుందని అన్నారు.

**-ప్లాస్టిక్ నిషేధం, గుడ్డ సంచుల వాడకం అవగాహన కల్పించాలి**

జాతరలో ప్లాస్టిక్‌ను నిషేధించాలని, గుడ్డ సంచల వాడకంపై భక్తులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, డీపీవో వెంకయ్య, వివిధ శాఖల అధికారులకు సూచించారు. జాతర పరిసరాల్లో ఏర్పాటు చేసిన దుకాణదారులకు రెండు రోజులుగా షాపుల వారీగా పర్యటించి తెలిపినట్లు అయితే ప్లాస్టిక్ నిషేధాన్ని కష్టంగా వినియోగించారని సూచించారు.



అదేవిధంగా గుడ్డ సంచల వాడకాన్ని కూడా వినియోగంలోకి తేవాలని, ఈ క్రమంలోనే డీపీవో వెంకయ్య, ఐటిడిఏ పెసా చట్టం చైర్మన్ కొమరం ప్రభాకర్‌లు ఈ విషయంపై ఇప్పటికే జాతర పరిసరాల్లో పర్యటించి సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. మరో రెండు రోజుల పాటు మూడు, నాలుగు టీంలు కలిసి ప్లాస్టిక్ నిషేధం ఒక యుద్ధం వలే జాతర ఏరియాలలో ప్లాస్టిక్ కవర్ల నిషేధం ప్లకార్డులను పట్టుకుని, విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారని తెలిపారు.

**-జాతర రోడ్లపై చీపుర్లతో ఊడి ఆశ్చర్యపడిలన మంత్రి సీతక్క**

హరిత హోటల్ నుండి గద్దెల వరకు గల రోడ్లపై ఉన్న చెత్తాచెదారాన్ని ఊడుస్తూ పలువురిని ఆశ్చర్య పరిచింది. జిల్లా కలెక్టర్‌లు డీపీవో వెంకయ్య, పలు శాఖల అధికారులు, మహిళా సంఘాల నాయకులు, ఐటిడిఏ పీవో అంకిత్, సీతక్కతో పాటు ఆయా శాఖల అధి కారులు, పంచాయతీ కార్మికులు, చీపుర్లు రోడ్డంతా ఊడ్చి అందరికి ఆశ్చర్య పరిచారు. ఇదే విధంగా రోడ్లన్ని శుభ్రత పాటిస్తే జాతరకు వచ్చే భక్తులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. భక్తులు తినగా వదిలిన వర్థ పదార్థాలు, ప్లాస్టిక్ కవర్లను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా జాగ్రత్తగా చూడాలన్నారు. భక్తుల్లో అవగాహన కలిగినప్పుడే శుభ్రత, పరిశుభ్రత పాటిస్తారని, దీంతోనే వ్యాధులు దూరం అవుతాయని అన్నారు. అందరూ పరిజ్ఞానంతో పరిశుభ్రత పాటించి పారిశుద్ధ్యాన్ని దరిచేరకుండా చూడాలన్నారు. అంతేకాని పారిశుధ్య పనులు చేపట్టేందుకు ప్రత్యేక పనులు చేయాలంటే ఇబ్బందికరంగా ఉంటుం దన్నారు.



# దారిదోపిడి రాబరీ కేసును చేదించిన హసన్‌పర్తి పోలీసులు

హసన్‌పర్తి ప్రభాతవార్త: వంగపహాడ్ గ్రామ క్రాస్ రోడ్డు వద్ద, ఎన్‌హెచ్-163 ప్రక్కన హసన్‌పర్తి పోలీసు వారు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నిందితులు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ నందు దారిదోపిడి రాబరీ కేసులో ముగ్గురు నిందితులు ముస్కు కమల్, ఒడెల సురేష్, మహ్మద్ అబ్దుల్ ఘని అందరి గ్రామం వంగపహాడ్ , హసన్ పర్తి మండలం. విచారించి వారి వద్ద నుండి రూ.12వేల నగదు స్వాధీనపర్చుకొని, వారిని శనివారం అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరుచగా జైలుకు పంపడం జరిగింది. ఈ కేసు చేదించడంలో సెంట్రల్ జోన్ డిసిపి ఎం.ఏ.భారీ, కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ టి.గోపి, ఎల్కతుర్తి సిఐ ప్రవీణ్, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతి, మధు, సోమన్న, సదానందం, వివేక్ తదితర సిబ్బంది పాల్గొని చాకచక్యంగా పట్టుకున్నారు. దీనికిగాను కమిషనర్ ఆఫ్ పోలీస్, వరంగల్, అంబర్ కిషోర్ ఝాపై సిబ్బందిని అభినందించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఐనవోలు,ఫిబ్రవరి03,ప్రభాతవార్త



మండలంలోని పున్నేలు గ్రామం వడ్డెరిగూడెం శివారు చెరువు కట్టపై పేకాట స్థావరంపై దాడి చేసినట్లు ఐనవోలు ఎస్సై గైకడి అనిల్‌కుమార్ శనివారం తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేయగా పేకాట ఆడుతున్న ఆరుగురిలో ముగ్గురు పరారు కాగా ముగ్గురిని అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపారు.దాడిలో వారి నుండి రూ.2010 నగదు,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.గ్రామాల్లో ఎవరైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దాడిలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

తరిగొప్పుల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :



జనగామ-హుస్నాబాద్ రహదారి జాల్బాయి తండా గ్రామ సమీపంలో టాటాఏస్ వాహనం శనివారం రోడ్డుపై పల్టీ కొట్టగా ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామానికి చెందిన ఎం.యాదగిరి అనే వ్యక్తి హుస్నాబాద్ నుంచి జనగామకు టాటాఏస్ ట్రాలీ వాహనంలో టైర్ల లోడుతో వెళ్తున్న క్రమంలో అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో పల్టీ కొట్టిందని, డ్రైవర్ యాదగిరికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఎస్ఎస్‌సిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

### డీఈఓ రామారావు

కొత్తగూడ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



పదవతరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు కోరారు. శనివారం మండలంలోని పొగుళ్ళపల్లి, ఎదులపల్లి, బత్తులపల్లి, ఓటాయి పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఎస్ఏ 1,2 పరీక్ష ఫలితాలను సమీక్షించి పదవతరగతి విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో 10 జీపిఎ తెచ్చుకోవాలని అన్నారు. ఎస్ఎ 2 పరీక్ష కు 42 రోజుల సమయము ఉన్నదని విద్యార్థులు ప్రతి రోజు ఉదయం 5 గంటలకు లేచి సమయాన్ని వృథా చేయకుండా వినియో గించుకొని చదువాలని విద్యార్థులకు తెలిపారు. పొగుళ్ళపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఓటాయి ఎంపీపీఎస్ పాఠశాలలో స్వయంపరిపాలన కార్యక్రమాన్ని హెచ్ఎం మల్లెల సాంబయ్య అధ్వర్యంలో నిర్వహించగా డీఈఓ సందర్శించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రావు,ఉపాధ్యాయులు సుమన్,సుధాకర్, నర్సయ్య, రాజకుమార్, సాంబయ్య, జుమ్మాలాల్, రాణి, బేబీ, కొమురయ్య, ఆనంద్,పుష్పనీల తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

చిల్పూర్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :



కారుఢీ కొని వ్యక్తి మృతిచెందిన సంఘటన వెంకటాద్రి వద్ద జరిగినట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వావ్యతండా నుంచి మల్కాపూర్‌కు పల్సర్ బైక్‌పై వెళ్లుతున్న బానోతు భాస్కర్ ను మల్కాపూర్ వైపు నుంచి వస్తున్న కారు వెంకటాద్రి వద్ద ఢీకొనగా బైక్‌పై వెళ్లుతున్న భాస్కర్ తీవ్రంగా గాయపడగా చికిత్స కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. అలాగే బైక్‌పై నున్న స్వరూపకు తీవ్రగాయాలు కాగా చికిత్స కోసం తరలించారు. ప్రమాద ఘటనపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తమ్ముడిపై అన్నయ్య దాడి అక్కడికక్కటే తమ్ముడి మృతి

నల్లబెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



కుటుంబ తగాదాలతో తమ్ముడిపై అన్న దాడి చేయడంతో తమ్ముడు మృతిచెందిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం నందిగామ గ్రామానికి చెందిన కుండె మొండయ్య- ఐలక్క దంపతుల కుమారులు రవి, కుమార్(30) ఇటీవల కుటుంబ తగాదాలతో తరుచు గొడవ పడేవారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి ఇద్దరు అన్నదమ్ములు గొడవ పడుతున్న తరుణంలో అన్న రవి తమ్ముడు కుమార్‌పై దాడి చేయడంతో పాటు మెడపై కత్తితో కోశాడు. దీంతో తీవ్ర రక్తస్రావమై కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. హత్య చేసిన రవి పరారైనట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. దీనిపై మృతుని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

## స్మార్ట్ సిటీ సీఐటీఐఐఎస్-2.0 ఛాలెంజ్‌కు ఎంపికైన గ్రేటర్

**-స్మార్ట్ సిటి పథకం ద్వారా నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజంటేషన్**

**- ఈనెల 8న ఢిల్లీలోసమావేశం**

**-ఎంపికైతే స్మార్ట్‌సిటి మిషన్ ద్వారా నగరాభివృద్ధికి రూ.135కోట్లు దక్కే అవకాశం**

వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

దేశవ్యాప్తంగా ఇప్పటికే వివిధ ఎంపికచేసిన నగరంలో స్మార్ట్ సిటీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి డాక్యుమెంట్స్ సమర్పించిన నేపథ్యంలో తొలిదశలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 84నగరాలు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన డాక్యుమెంట్స్ సమర్పించిన నేపథ్యంలో కొన్ని నగరాలను ఎంపిక చేయగా అందులో మన నగరానికి చోటు దక్కింది.

**-నగరానికి గుర్తింపు దక్కడం హర్షణీయం..: మేయర్ గుండు సుధారాణి**

నగరానికి గుర్తింపు దక్కడం హర్షణీయం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. దేశవ్యాప్తంగా 84స్మార్ట్ సిటీ నగరాల్లో నగరానికి చోటు దక్కడం శుభ సూచకం. ఇప్పటికే గ్రేటర్ వరంగల్‌కు దేశంలోని ఫాస్ట్ మూవింగ్ సిటీస్‌లో చోటు దక్కింది. జాతీయస్థాయిలో గ్రేటర్ వరంగల్‌ను ముందంజలో ఉండేవిధంగా ప్రత్యేక దృష్టిసారిస్తామని, నగరాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ఇదోక మైలురాయి అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిపుణులు, అధికారుల సలహాలు తీసుకుని ఉత్తమ ప్రదర్శన ఇవ్వడానికి శాయశక్తులా కృషిచేస్తాం అన్నారు.

# నేరాలు-దారుణాలు

## గ్రామాభివృద్ధికి పెద్దపీట

### -ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఎడ్జెర్ల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబ పాలనతో అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. గ్రామాలు సంపూర్ణ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రాధాన్యత క్రమంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధిపథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరంగారెడ్డి, జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్‌రెడ్డి, ఎడ్జెర్ల మాజీ సర్పంచ్ చిత్తనూరి అనూష వెంకన్న, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఆలేరు పాఠశాల విద్యార్థి

నెల్లికుదురు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన పాఠ శాలకు చెందిన బి సాయిచరణ్ ఎంపికైనట్లు పాఠశాల ఎచ్ఎం రాందాస్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ....ఈ నెల 2న జిల్లాస్థాయి రగ్బీ సబ్‌జూనియర్ పోటీలు జిల్లాలోని బలుపాల పాఠశాలలో నిర్వహించగా,ఈ పోటీల్లో ఆలేరు పాఠశాల నుండి పాల్గొన్న 8వ తరగతి విద్యార్థి సాయిచరణ్ అద్భుత ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యాడని,ఈ క్రమంలో యాదాద్రీ జిల్లా భొనగిరిలో 3,4 తేదిల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నారన్నారు.రాష్ట్రస్థాయి విద్యార్థి ఎంపిక కావడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు,పిఈటి కిషన్‌తోపాటు పలువురు అభినందిస్తున్నారు.

## తాడిచర్లలో ఘోర రోడ్డు ప్రమాదం..

### -అక్కడికక్కడే ఒకరు మృతి

### -మరొకరి పరిస్థితి విషమం

మల్హర్‌రావు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామ శివారు లోని ఎర్రగుంట చెరువు వద్ద తాడిచర్ల నుండి మల్లారం వైపు బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువ కులు ఎదురుగా వస్తున్న ఏఎమ్మార్ కంపెనీ నీళ్ల ట్యాంకర్‌ను బలంగా



ఢీకొనడంతో పెద్దతూండ్ల గ్రామానికి చెందిన అనిపెద్ది సాయి వినయ్(18) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై ఉన్న మరో యువకుడు జంగా మధూకర్‌కు తీవ్ర గాయాలు కావడంతో క్షతగాత్రున్ని 108వాహనంలో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించారు. ఇదిఇలా ఉండగా సంఘటన స్థలానికి చేరుకున్న మృతుని తల్లిదండ్రులు, బంధువులు మృతదేహాన్ని ఏఎంఆర్ క్యాంపు కార్యాలయానికి తరలించి సుమారు 200మంది గ్రామస్థులతో ధర్నాకు దిగారు.



# అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి

**-వాటర్ ట్యాంక్‌లను పరిశుభ్రంగా ఉంచాలి..**

**-నర్సరీలో మొక్కలు 100శాతం పెరిగేలా చూడాలి**

**-ప్రత్యేకాధికారి, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**





*కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రాలను ప్రత్యేకాధికారి, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో విధులు నిర్వర్తిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సమయపాలన పాటించాలని, మెనూ ప్రకారం చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సెలబస్ ప్రకారం పిల్లలకు అర్ధమయ్యే విధంగా బోధించాలని అన్నారు. గ్రామంలో వాటర్ ట్యాంక్‌లలో ఎలాంటి వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. బ్లీచింగ్ పౌడర్‌తో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. హెల్త్ సబ్‌సెంటర్‌ను సందర్శించి రోగులకు అందుబాటులో ఉండాలని ఆరోగ్య సిబ్బందికి సూచనలు చేశారు. మెరుగైన వైద్యం అందజేస్తూ, సేవలను ముమ్మరం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటూ పాఠ్యంశాలను బోధించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు బోర్డు పరీక్షలో 100శాతం ఉత్తీర్ణత సాధించి, మంచి గుర్తింపును తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా గ్రామంలోని నర్సరీలో వంద శాతం మొక్కలు పెరిగేలా చర్యలు చేపట్టాలని, మొలకెత్తని బ్యాగులలో లోకల్ సీడ్స్‌ను పెట్టి మొలకెత్తేలా చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు పంచాయతీ కార్యదర్శి ఈర్నాల ఉమాదేవి, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.




## పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా దేవేందర్ రెడ్డి

*చిట్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*



తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జూకల్ పంచాయతీ కార్యదర్శి బి.దేవేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎల్.సునంద రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆరేల్లి మహేష్, కోశాధికారిగా సర్వ విష్ణువర్ధన్, సోషల్ మీడియా ఇంచార్జ్‌గా ఆరేపల్లి నాగేంద్రబాబు, గౌరవ అధ్యక్షునిగా జి.రవికుమార్, ముఖ్య సలహదారులుగా వినోద్, స్వప్నలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన పంచాయతీ కార్యదర్శులు అందరికీ దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కుష్టి వ్యాధి నివారణకు కృషి చేయాలి

**-డాక్టర్ బాలకృష్ణ**

*చిట్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*



కుష్టి వ్యాధిపై అవగాహన కలిగి ఉండి, వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ బాలకృష్ణ అన్నారు. మండలంలోని ఒడితల పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవత ఆదేశాల మేరకు ఏఎన్‌ఎం సుమలత ఆధ్వర్యంలో నవాబుపేటలో ప్రపంచ కుష్టి వ్యాధి నివారణ సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ బాలకృష్ణ హజరై మాట్లాడారు. చర్మంపై ఏర్పడే మచ్చలను గమనించి స్పర్శ తెలుసుకోవాలని తెలిపారు. స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుంటే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈవ్యాధిపై ప్రతి ఒక్కరూ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుచరిత రెడ్డి, ఏఎన్‌ఎం జయలత, ఆశా వర్కర్లు కమల, సరోజన, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదేలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పర్లపల్లి సమ్మయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి మెపా మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**-సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు జోడు ప్రదీప్ ముదిరాజ్**

*గణపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*




భూపాల పల్లి జిల్లాకేంద్రంలోని శ్రీ చైతన్య న్యూసెన్స్ డిగ్రీ కళశాలలో మెపా ఆధ్వర్యంలో నేడు జరిగే మెగా జాబ్‌మేళాను సద్విని యోగం చేసుకోవాలని మెపా జయశంకర్ భూపాలపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మెపా రాష్ట్ర అధ్యక్షులు డా.కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మెపా జిల్లా నాయకులు ముఖ్య అతిధులుగా హాజరవుతారని, జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నానని, జాబ్‌మేళాలో పాల్గొని, పలు కంపెనీల ఇంటర్వ్యూలో పాల్గొని జాబ్ సాధించాలని, నిరుద్యోగ యువత కష్టనష్టాలను చలించిపోయి, నిరుద్యోగులకు మెపా ఆధ్వర్యంలో పలు జిల్లాలలో జాబ్‌మేళాలు నిర్వహిస్తూ, నిరుద్యోగులకు అండగా మెపా ఉంటూ, మెపా ఆధ్వర్యంలో ఈజాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందని, పూర్తి వివరాలకు నెంబర్ 9705214964, 9701011801ను సంప్రదించాలని తెలిపారు.

## జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో శ్రీ నేతాజీ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ

*గణపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

తెలంగాణ సోషల్ స్టడీసన ఫోరం ఆధ్వర్యంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సౌజన్యంతో భూపాలపల్లి జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌ను జిల్లా కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో శనివారం ఫోరం జిల్లా అధ్యక్షులు పోతర్ల సతీష్, ప్రధాన కార్యదర్శి రామ్‌ధాన్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈటాలెంట్ టెస్టులో గణపురం మండలంలోని బస్వరాజుపల్లి గ్రామంలోని శ్రీ నేతాజీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థిని మడికొండ సుష్మశ్రీ జిల్లాలో ద్వితీయ స్థానంలో ప్రతిభ సాధించింది. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంభయ్య విద్యార్థినికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సారయ్య తదితరులు పాల్గొన్నారు.




## కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని దామెరకుంట గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్‌లను గౌడ కులస్థులతో ఆవిష్కరించి నట్లు రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపిటీసీ మారగోని శంకర్ గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అరిగెల వెంకటరాజం గౌడ్‌లు తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుని ఆదేశాలతో క్యాలెండర్‌లను ఆవిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్, ముక్కెర పోష గౌడ్, కాటారం మల్లయ్య గౌడ్, లక్ష్మయ్య గౌడ్, వినోద్ గౌడ్, నాయకులు రామగుండం శ్రీనివాస్, మాజీ ఎంపిపి మంథని రాజనర్సు, మాజీ సర్పంచ్ కనుకుంట్ల సమ్మయ్య, కట్కూరి రామారావు, ఆత్మకూరి స్వామి యాదవ్ పాల్గొన్నారు.

# రవి హైబ్రిడ్ సీడ్స్ క్షేత్ర ప్రదర్శన

**-పాల్గొన్న ఎంపిపి, రైతులు కంపెనీ ప్రతినిధులు**

*మల్హర్‌రావు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

మండలంలోని పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల గాదంపల్లి గ్రామానికి చెందిన ఇప్ప మొండయ్య రైతు మిరప తోటలో రవి హైబ్రిడ్ సీడ్స్ కంపెనీవారు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కంపెనీ ఉత్తర తెలంగాణ రీజినల్ మేనేజర్ కట్ల శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ లింగమూర్తి మాట్లాడారు. రవి సీడ్స్ వారి




ఆర్‌హెచ్‌ఎస్-365, శ్వేత-041 మిరప రకాలు రైతులను లాభాల బాటలో ఉంచేలా తోడ్పడుతుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రోగనిరోధక, తెగుళ్లను తట్టుకునే శక్తి కలిగి ఉండడం రవి సీడ్స్ విత్తనాల యొక్క ప్రత్యేకత ఆర్‌హెచ్‌ఎస్ 365మరియు శ్వేత-041 రకం ఏపుగా పెరిగి కాయరంగు పరిమాణం మొదటి కోత నుండి చివరి కోత వరకు ఒకే విధంగా ఉంటుందన్నారు. కాయ పరిమాణంతో పాటు గింజలు అధికంగా ఉంటాయని, నాణ్యయమైన విత్తనాలు అందించడంలో రవి సీడ్స్ సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, మాజీ సర్పంచ్ రాజు నాయక్, రవి సీడ్స్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు కొల్లూరి చందు, తూళ్ల వెంకటేష్, నునవత్ రాజు, ధరావత్ శ్రీను, పెద్ది మహేష్, చుట్టపక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రతినిధుల మహాసభను విజయవంతం చేయండి

## -రాష్ట్ర నాయకులు ఎం.ఆర్ రెడ్డి

ప్రభాతవార్త-బాలసముద్రం:

నేడు హైదరాబాద్‌లోని హిమగిరి ఫంక్షన్ హాల్ ఎల్బీనగర్‌లో జరిగే తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రతినిధుల మహాసభను విజయవంతం చేయాలని టిఎంయు రాష్ట్ర నాయకులు ఎమ్మారెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులను ఎక్కడికక్కడ నిలిపివేసి 27 రోజులు సమ్మె చేసిన ఘనత అశ్వద్ధామ రెడ్డికి దక్కుందనీ ఎంఆర్ రెడ్డి అన్నారు. అప్పటి ఎంఎయూ నేత రాష్ట్ర ప్రధాన క్యాదర్శి సయ్యద్ మహమూద్ తెలంగాణ కోసం కొద్ది రోజుల సమ్మె తరువాత ఆంధ్ర నాయకులతో మిలాఖాత్ అయి సమ్మెను విరమించాలని ప్రకటించే సమయంలో ఎన్ఎంయు నాయకత్వంతో విభేదించి తెలంగాణ కోసం పోరాడి సమ్మెను కొనసాగించిన తెలంగాణ ముద్దుబిడ్డ అశ్వద్ధామరెడ్డి అని అన్నారు. సమ్మె అనంతరం ఆంధ్రపాలకులకు వత్తాసు పలుకుతున్న ఎన్ఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో విభేదించి సొంతంగా తెలంగాణలో మజ్దూర్ యూనియన్లు లేకుండా యూనియన్ స్థాపించి గొప్ప నాయకుడు అశ్వద్ధామరెడ్డి అని అన్నారు. 2019లో జరిగిన ఆర్టీసి సమ్మెపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపి, అసలు ఆర్టీసిలో యూనియన్లు లేకుండా యూనియన్‌లను రద్దు చేసి వెల్ఫేర్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వెల్ఫేర్ కమిటీల వల్ల సమస్యలు పరిష్కారం కాకపోగా మరింత జటిలమై అధికారుల ఆగడాలకు అడ్డు ఆపు లేకుండా విపరీతమైన కిలో మీటర్లు పెంచి కార్మికులపై తీవ్ర పరిభ్రారం పెంచి ఉద్యోగులు పని చేయలేని స్థితిలో ఎనిమిది గంటల పనిని 12గంటల వరకు చేయవలసి వచ్చింది. అంతేకాక మహిళలకు రాత్రి 8గంటలలోపే డ్యూటి దిగే విధంగా డ్యూటీలు వేస్తామని చెప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వం మరింత పనిభారం పెంచిందే గాని తగ్గించేలుదన్నారు. మరో పక్క 2017, 2021 వేతన సవరణలు చేయకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను నిండా ముంచిందని అన్నారు. ఇదే సందర్భంలో కొంత మంది యూనియన్‌కు ద్రోహం చేసి టిఆర్ఎస్ పార్టీ మంత్రులలోని నాయకులతోని లాబీయింగ్ చేసి వారి పనులు నెరవేర్చుకొని యావత్ కార్మిక వర్గానికి ద్రోహం చేశారు. యూనియన్ ముక్కలు చేయాలని కుట్ర పన్నారు. ఒక దశలో ప్రభుత్వం చర్చలకు పిలవాలంటే అశ్వద్ధామరెడ్డి నాయకత్వం నుంచి తప్పుకొని మరెవరికైనా నాయకత్వాన్ని అప్పగిస్తే వారితో చర్చిస్తామని ప్రభుత్వం చెప్పడంతో కార్మిక శ్రేయస్సు దృష్ట్యా టిఎంయు రాష్ట్ర జనరల్ సెక్రటరీ పోస్టును త్యాగం చేసి అదిలాబాద్ జిల్లా కార్యదర్శి ఎఆర్‌రెడ్డికి అప్పగించడం జరిగింది. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. చివరకు ప్రభుత్వానికి తొత్తులుగా ఉండి యూనియన్ చీల్చడానికి ప్రయత్నం చేసిన నాయకులతో ఏఆర్ రెడ్డి కలవడంలో ప్రభుత్వ పాత్ర ఎంతో ఉంది.



మెజార్టీ నాయకులు కార్మిఉలు అధ్వాద్దామరెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని అందుకే రేపు నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు జరుగుతున్నం దున అధిక సంఖ్యలో కాఇర్మకులు తరళివచ్చి కార్మికుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి దారి అని ఎమ్మారెడ్డి అన్నారు. పదవుల కోసం పాటుపడే నాయకులు వద్దని, కార్మికుల కోసం పోరాడే నాయకుడు అవసరమని ఈ సందర్భంగా తెలియజేస్తూ ప్రభుత్వం వెంటనే 2017, 2021 వేతన సవరణ చేయాలని ఆర్టీసిని వెంటనే ప్రభుత్వంఒల విలీనం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆర్టీసిని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్లను అనుమతించాలని, బాండ్ పైసలు, సిసిఎస్ డబ్బులు, పీఎఫ్‌డబ్బులు వెంటనే కార్మికులకు చెల్లించాలని, పెంచిన కిలో మీటర్లను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విభేదాలు పక్కనపెట్టి అందరు అశ్వద్ధామరెడ్డి నాయకత్వంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రతినిధుల మహాసభకు రాష్ట్ర నాయకులు, జోనల్‌నాయకులు, రీజియన్ నాయకులు, డివిజన్ నాయకులు డిపో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# స్లీపర్ కోచ్ బస్సులను ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ

ప్రభాతవార్త- బాలసముద్రం:

హనుమకొండ కొత్త బస్టాండ్ నుంచి కొత్తగా హనుమకొండ నుంఇ బెంగుళూరుకు వెళ్లే స్లీపర్ కోచ్ బస్సులను రాష్ట్ర అటవీపర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్.నాగరాజు, జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, గ్రేటర్ మున్సిపల్ కమీషనర్ రిజ్వాన్‌బాష, ఆర్టీసి రీజనల్ మేనేజర్ జె.శ్రీలత, డిప్యూటి రిజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్, డిప్యూటి రీజినల్ మేనేజర్ మాధవరావు, వరంగల్ వన్ డిపో



మేనేజర్ మోహన్‌రావు, హన్మకొండ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్, ఆర్టీసి సూపర్వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా అకడామీని మూసివేయాలి

## -ఎబిఎస్ఎఫ్, బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల దర్నా

ప్రభాతవార్త- బాలసముద్రం:

ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ గుర్తింపు లేకుండా హన్మకొండ జిల్లా నక్కలగుట్టలో నడుపుతున్న వైబ్రాంట్ అకాడమీని మూసివేయాలని బహుజన విద్యార్థి సంఘం, అంబేద్కర్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అకాడమీ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విద్యార్థి సంఘం జిల్లా అద్యక్షులు మంద ప్రమీల నరేష్ బహుజన విద్యార్థి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు లేకుండా అనుమతి లేకుండా అకాడమీ నడుపుతున్నారని విద్యా హక్కు చట్టం ప్రకారం మెరిట్ స్కాలర్సిప్ టెస్టులు నిర్వహించవద్దని అయినా కూడా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి రెండు కోట్ల మెరిట్



స్కాలర్షిప్ అని విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని పెద్ద పెద్ద బవంతులని చూపెట్టి చిన్న భవనంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా దానిలో నడుపుతున్నారని విద్యార్థి సంఘ నాయకులు ఇది ఏంటిదని అడిగితే వారిని చులకనగా చేసి మాట్లాడారని వెంటనే ఆయనపై 420 కేసు నమోదు చేసి అలాగే ఎస్సీ, ఎస్టీ కేసు అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించి అకాడమీని మూసివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారితో జిల్లా ఇంటర్ బోర్డు అధికారి వారితో కుమ్మక్కయ్యారని ఆయనపైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఒకవేళ గనుక అకాడమీ మూసివేయకపోతే సోమవారం నాడు కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన విద్యార్థి సంఘం నాయకులు మహేందర్, అంబేద్కర్ విద్యార్థి సంఘం కేయూ అధ్యక్షుడు మచ్చ పవన్, విద్యార్థి సంఘం నాయకులు ఉదయ్, శ్రీనాథ్, వివేక్, పృద్విరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# అంబులెన్స్ వాహనంపై రాష్ట్రం పేరు తొలగింపు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:




మండల కేంద్రం ఉన్న 108 వాహనము తెలంగాణ రాష్ట్రం పేరును తొలగింపు పై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలానికి నూతనంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్ వాహనంకు తెలంగాణ రాష్ట్రం అని పేరును తొలగించి, ఏ రాష్ట్రము, ఏ ప్రభుత్వం పేరు లేక పోవడంపై హాస్య స్పందంగా మారింది. ఇంతకుముందు ఆరోగ్యశాఖ మంత్రితో పాటు ముఖ్యమంత్రి బొమ్మలు ఉండేటివి, కానీ ఏ రాష్ట్రం పేరుగాని ముఖ్యమంత్రి ఆరోగ్యశాఖ మంత్రి బొమ్మలు లేకపోవడంపై ప్రజలు నేవ్వరతున్నరు. ప్రజలకు అందుబాటులో ఉండే 108 వాహనం ప్రాణాలను రక్షించే అంబులెన్స్‌పై ప్రస్తుత ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి ఫోటోలతో పాటు ఏ రాష్ట్రంలో ఉన్నాము అనే పేరు ఎంతైనా అవసరం అని ప్రజలు తెలియజేస్తున్నారు.

# నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 5వ డివిజన్ సుందరయ్యనగర్ నుండి స్థానిక డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ప్రజాభవన్‌లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి వారికి ఖండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శిరబోయిన సారంగపాణి, కోమల, గోపాల్‌రావు, హేమలత తదితరులు ఉన్నారు. అనంతరం నాయిని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక విధానాలకు విసుగు చెంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అందరు కలిసి కట్టుగా పని చేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రిగా చేసుకోవాలని పార్టీ శ్రేణులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేతిడి దీపక్‌రెడ్డి, స్థానిక నాయకులు ఓబీసీ డిపార్టుమెంట్ పశ్చిమ వైస్ చైర్మన్ శిరబోయిన సతీష్, మహిళా నాయకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# లాల్‌కృష్ణ అధ్వానికి భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప ప్రధాని, అయోధ్య రామ మందిరం కోసం తన సరస్వాన్ని ధారబోసిన లాల్ కృష్ణ అద్వానీకి భారతరత్న ప్రకటించిన సందర్భంగా వారికి భద్రాచలం మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధికి సహకరించిన వారికి రుణపడి ఉంటా

### మాజీ సర్పంచ్ మేడబోయిన అశోక్

వెంకటాపూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



తన ఐదేళ్ల పాలనలో గ్రామాభివృద్ధికి సహకరించిన గ్రామస్తులకు, అధికారులకు రుణపడి ఉంటానని వెంకటాపూర్ గ్రామసర్పంచ్, వెంక టాపూర్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మేడబోయిన అశోక్ అన్నారు. సర్పంచ్‌గా బాధ్యతలు చెపట్టిన తనను ప్రోత్సహించిన వారు ఎం దరో ఉన్నారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వెంకటాపూర్ గ్రామ ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని నా శాయశక్తుల అభివృద్ధి చేశానని ఆయన పేర్కొన్నారు. నేను సర్పంచ్ పదవికే విరమణ అని, ప్రజా సేవకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## టిటియు క్యాలెండర్ ఆవిష్కరణ

### ములుగు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్


ములుగు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



తెలంగాణ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ 2024 ను వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ములుగు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు టిటియు ఉపాధ్యాయ సంఘంతోనే పరిష్కారమని తెలిపారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, ఉపాధ్యాయులు బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, లక్ష్మీదేవిపేట ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గుగులోతు రాందెవ్, ఉపాధ్యాయులు ఫిరోజ్, అంబేద్కర్, శ్రీనివాస్, ఓదెల వేణుగోపాల్, కొంపల్లి జమున, రికార్డు అసిస్టెంట్ సత్యం, సీఆర్పీ కుమార్ పాడియా తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఆధార్ కార్డులు ఇవ్వాలని తహసీల్దార్‌కు హెచ్.ఎం వినతి

వెంకటాపూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 11 మంది నిరుపేద విద్యార్థులకు ఆధార్ కార్డులు జారీ చేయాలని ప్రధానోపాధ్యాయులు గుగులోతు రాందేవ్ శనివారం వెంకటాపూర్ తహసీల్దార్ ను కలిసి విన్నవించారు. ఆధార్ కార్డులు లేనందున ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధి రాకుండా పోతుందని తెలిపారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ శివకుమార్ ఆధార్ మీసేవ నిర్వాహకుడు బద్రిని కార్యాలయానికి పిలిచి విద్యార్థులకు ఆధార్ కార్డులు జారీ చేయాలని మౌఖికంగా ఆదేశించారు. విద్యార్థుల సమస్యను తహసీల్దార్ దృష్టికి తీసుకుపోయిన మరుక్షణమే స్పందించి పరిష్కారం చేసిన ఆయనకు ప్రధానోపాధ్యాయులు రాందేవ్‌తో పాటు, ఉపాధ్యాయులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, పెండ్యాల సలేంద్రం పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

### కాంగ్రేస్ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్

ములుగు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



ములుగు జిల్లా కేంద్రంలో రిపబ్లిక్ డే రోజున ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై బోడ అంజిత్ కుమార్, ల్యాడ విజయ్‌లు మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్ శనివారం పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం చొప్పున మొత్తం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ రఘు, ములుగు పట్టణ కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు బోడ సతీష్, కాంగ్రేస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రవణ్, రాజు, రంజిత్, మేడిపల్లి శ్రీకాంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

### అర్అండ్‌బి క్వాలిటీ కంట్రోల్ సీఈ సతీష్



మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రోడ్ల నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేదంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అర్అండ్‌బి క్వాలిటీ కంట్రోల్ అడ్మినిస్ట్రేటివ్ సిఈ సతీష్ హెచ్చరించారు. శనివారం మిర్యాలగూడ పట్టణం మీదుగా చేపడుతున్న కోదాడ-జడ్చర్ల నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనుల నుంచి శాంపిల్స్ సేకరించారు. అనంతరం అయన మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు నిర్మాణం కోసం 13 కోట్లు మున్సిపల్ నిధులు మంజూరు కాగా ఇప్పటి వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తి చేసినట్లు తెలిపారు. డివైడర్‌కి ఇరువైపుల 35ఫీట్ల మేర రోడ్లు నిర్మిస్తున్నామని, అతర్వాత ఫుట్‌పాత్, వీధిలైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్అండ్‌బి ఎస్ఈ పుల్లా దాసు, ఈఈ శ్రీనివాస్‌కుమార్, నేషనల్ హైవే ఈఈ యుగంధర్, డిఈ నర్సింహ్మారావు, జేఈ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

పేద మధ్య తరగతి వర్గాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) కోరారు. శనివారం పట్టణంలోని రామచంద్రగూడెం వద్ద మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రోటరీగ్లోబల్ విజార్డ్స్, రోటరీక్లబ్ అఫ్ గ్రేటర్ హైద్రాబాద్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ, డైరెక్టర్ షహలాబూతుల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోటరీక్లబ్ సహకారంతో అయా విభాగాల డాక్టర్లు అందించిన కంటి, క్యాన్సర్, ఈఎన్టి, జనరల్ వైద్య సేవలను కొనియాడారు. సుమారు 350మందికి ప్రముఖ డాక్టర్లు వైద్య సేవలందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మహిమూద్‌అలీ, డైరెక్టర్ షహలాబూతుల్, డాక్టర్ సుమయ్యబూతుల్, రోటరీక్లబ్ గ్రేటర్ హైద్రాబాద్ ప్రెసిడెంట్ శివశంకర్, సురేన్, నంబూరి వెంకటరాజు, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్లు, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ వాణి, మెగా క్యాంపు కో-అర్డినేటర్ కరుణాకర్, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్‌గౌడ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఓటు నమోదును వేగవంతం చేయాలి

### అర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పురస్కరించుకొని మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఓటు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య తహాశీల్దార్లను అదేశించారు. ఓటు నమోదుపై శనివారం రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో తహాశీల్దార్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ భూముల సంరక్షణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ తహాశీల్దార్ హరిబాబుతో పాటు పలువురు తహాశీల్దార్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోషక విలువల గురించి ఆహారం గురించి తెలుసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యానికి అవసరమైన పోషక విలువలు ఎలా వస్తాయి, ఎలాంటి ఆహారం స్వీకరించాలి అనే అవగాహన ఎంతో అవసరమని పెరల్‌ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ డిసి.ప్రకాశ్ అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, పోషక విలువలు, సమతుల్య ఆహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు ఆరోగ్యం గురించి అవగాహన ఎంతో అవసరమన్నారు. ఈకార్య క్రమంలో భాగంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, వాటి ద్వారా లభించే ప్రయోజనాలను విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామసీమల అభివృద్ధి

పాలకీడు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామసీమల అభివృద్ధి జరుగుతుందని పాలకీడు మండల పరిషత్ అధ్యక్షుడు భూక్య గోపాల్ అన్నారు. శనివారం పాలకీడు మండలం గుడుగుంట్లపాలెంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జడ్‌పిటిసి మాలోతు బుజ్జినాయక్‌తో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నపుడు రూ.5 లక్షలు మంజూరు చేయగా నేడు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం హామీ విజయవంతంగా అమలు అవుతుందన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు త్వరగా అమలు చేసేందుకుకసరత్తులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దొంగల వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నీమానాయక్, మండల యూత్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎంపివో దయాకర్, మాజీ సర్పంచులు బూసిపల్లి వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, జిల్లా నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, రామాంజరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణ, కిరణ్ తదితరులు

# జిల్లా స్థాయి చెకుముకి పోటీలు

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:*

జనవిజ్ఞాన వేధిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి చెకుముకి పోటీలను జిల్లా కో ఆర్డినేటర్ మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు హాజరై విద్యార్థులకు ప్రశ్నా పత్రాలు అందజేశారు. ఈ పోటీల్లో 9 మండలాల నుండి 21 టీమ్‌లు పాల్గొనగా, ఇంగ్లీష్ మీడియం నుండి ఒక టీమ్, తెలుగు మీడియం నుండి ఒక టీమ్, ప్రైవేటు పాఠశాలల నుండి ఒక టీమ్‌గా పాల్గొన్నారు. ఈ పోటీల్లో హార్హత సాధించిన 6 టీమ్‌లకు విజ్వల్ రౌండ్ నిర్వహించగా, ఈ రౌండ్‌లో ప్రభుత్వ పాఠశాలల ఇంగ్లీష్ మీడియం విభాగంలో గోవిందరావుపేట మండలం చల్వాయి జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల, తెలుగు మీడియం విభాగంలో వెంకటాపూర్ మండలం, నూగూరు జెడ్పిహెచ్ఎస్, మరియు ప్రైవేటు పాఠశాలల విభాగంలో గోవిందరావుపేట మండలం, పసర గ్రామానికి చెందిన సేయింట్ మేరి పాఠశాలలు ప్రథమ స్థానంలో నిలిచాయి. ఈ జట్టులు 9, 10, 11 తేదీలలో జనగామలో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ సంబరాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ మల్లయ్య



మాట్లాడుతూ ప్రథమ స్థానంలో నిలిచిన జట్లను అందిస్తూ రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ స్థానం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆక్షాక్షించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జట్టుకు, ప్రతి విద్యార్థికి సర్టిఫికెటు, మరియు విజ్ఞాన వంతమైన పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో జేవివి జిల్లా కోశాధికారి దామోదర్, జేవివి పర్యావరణ విభాగం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్, నర్సింగ్, కిరణ్, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్. రవి, రవి తేజ, రత్నం, ప్రవీణ్, స్వామి, సంజీవ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏయిడ్స్‌పై అవగాహన సదస్సు

*ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:*

వైఆర్‌జి కేర్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఆర్‌జి సంస్థ లింక్ వర్కర్ పి. కిషన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెచ్ఐవి , ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు హెచ్ఐవి పరీక్షలు తప్పక చేయించుకోవాలని అన్నారు. గర్భిణీ స్త్రీకి హెచ్ఐవికి సోకితే పుట్టబోయే బిడ్డను హెచ్ఐవి భారి నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. హెచ్ఐవిపై ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వ వైద్యశాలలో



పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ ఎస్. వెంకయ్య, లక్ష్మీ నారాయణ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవికి మాత్రమే విరమణ, ప్రజా సేవకు కాదు: సట్టు

*రాజాపేట ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ పాలకవరగనంకు కేవలం పదవికి మాత్రమే విరమణ అని, ప్రజాసేవకు, గ్రామ అభివృద్ధికి కాదని, నిరంతతరం సేవలో భాగస్వాములు అవుతున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, చాకలి ఐలమ్మ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ అన్నారు. రాజాపేట గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీ విరమణ అభినందన సత్కార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక అధికారుల పాలనలో అవసరమైన స్థలాలు సూచనలు అందించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత పాలకవర్గ సభ్యులు మరింత ఉన్నత పదవులు దక్కించుకోవాలని అన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సందిల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. రాజాపేటలో ఏ పార్టీల వారైనా స్నేహపూర్వక పోటీ వాతావరణం ఉంటుందన్నారు. రేగు ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రేగు సిద్ధులు మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా అన్ని పార్టీల వారు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయడం సంతోషకర విషయం అన్నారు. ఈ సందర్భంగా సర్పంచి ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ గుప్తా, వార్డు సభ్యులు ఎర్రగోకుల జస్వంత్,



ఇతరులను సన్మానించి అభినందించారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ కార్యదర్శి రేకుపల్లి భాస్కర్ రెడ్డి, పాల్గొన్న ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు చెప్పారు.

## బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

*రాజాపేట ప్రభాతవార్త:*

బొందుగుల గ్రామంలోని బీజేపీ కార్యకర్త కాల్లూరి వెంకటేష్ తండ్రి సత్యనారాయణ మరణించగా శనివారం బీజేపీ గ్రామ శాఖ తరపున 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బీజేపీ నాయకులు ఉన్నారు.

## హరిలాల్ మృతి బాధాకరం

*చందంపేట,3ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండలంలోని మోత్యా తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్లావత్ హరిలాల్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం మోత్యాతండాలో హరిలాల్ మృతదేహానికి మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిలాల్ కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని ఆకాంక్షించారు. హరిలాల్ మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట మాజి ఎంపిపి ఏర్పుల గోవింద్ యాదవ్, రైతుబంధు మాజి అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దొండేటివ మల్లారెడ్డి, రమావత్ మోహన్‌కృష్ణ,స్థానిక మాజి సర్పంచ్ అర్జున్ సింగ్, పాపా నాయక్, గోవర్ధన్, ముత్యం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఉన్నారు.

## యాదగిరిగుట్ట సీఐని సన్మానించిన మహేందర్ గౌడ్

*రాజాపేట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన వేణుగోపా లరావును శనివారం రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మరా ్యదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

*మఠంపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

మండలంలోని భీల్యానాయక్‌తండాలో సిసి రోడ్డు పనులకు జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్, ఎంపిటిసి శౌరినాయక్‌లు పనులు ప్రారంభించారు. జిల్లా ప్రజాపరిషత్ స్టేట్ మాచింగ్ గ్రాంట్స్‌నుంచి మంజూరైన రూ.3 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామంలో మిగిలి ఉన్న రోడ్లను కూడా సిసి రోడ్లుగా మా ర్చేందుకు కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బాణోతు కోటానాయక్, మోతీలాల్‌నాయక్, బాలునాయక్, కాంతారావు, బాబునాయక్, వాంకుడోతు హనుమానాయక్, రమేష్‌నాయక్, భోజ్యనాయక్, గోవిందనాయక్ తదితరులు పాల్గొన్నారు.




# 14 జిపిలలో బాధ్యతలు తీసుకున్న ప్రత్యేక అధికారులు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



మండలంలోని 14 గ్రామపంచాయితీలలో శనివారం ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకున్నారు. మేళ్లచెరువు, రేవూరులలో ఎంపిడివో మహ్మద్‌ఇసాక్ హుస్సేన్,హేమ్లతండా, వెల్లటూరులో తహసిల్దార్ పోలేని జో ్యతి, కందిబండ, నల్లబండగూడెంలలో ఎంపివో కందుల వీరయ్య, రామాపురం, యతిరాజపురంతండాలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, వేపలమాదారం, ఎర్రగట్టుతండాలో పంచాయితీరాజ్ ఏఈ కోచూరి రంగరాజు, కప్పలకుంటతండా, రామాంజనేయతండలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వరికుప్పల వెంకన్న, వెంకటరామాపురం, మంగలికుంటతండాలో పశువైద్యాధికారి డాక్టర్ ఉషారాణి ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టా రు. ఈ కార్య క్రమాలలో కార్యదర్శులు కామిశెట్టి నాగేంద్రబాబు, కారపాటి వెంకటేశ్వరు ్ల, షేక్ రషీద్, షేక్ నాగుల్‌మీరా, నునావత్ శ్రీనివాస్ జి.దీప్తి, పందిళ్లపల్లి గురవారెడ్డి, లావుడ్య రవీంద్రనాయక్, కొత్త ఉపేందర్, చక్కెర రాజశేఖర్‌రెడ్డి, ఆకాశపు పవన్‌కుమార్, బండి రామకృష్ణతోపాటు గ్రామపంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌లకు ఘనమైన రీతిలో సన్మానం

*మేళ్లచెరువు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాజీ సర ్పంచ్‌లకు ఘనమైన రీతిలో సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. బేత కల్పన వీరనాగిరెడ్డి, భూక్య పద్మ, సోమనబోయిన సునీత, బాణోతు లక్ష్మి, తుమ్మల అన్నపూర్ణమ్మ, బదావత్ పోరి, గొట్టెముక్కల సుమలత, ధరావత్ లక్ష్మి, భూక్య భిక్షం, సంద్రపంగు అబ్ర హాం, కందుకూరు గురవయ్యలను పూలమాలలతో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్, తహసిల్దార్ పోలేని జ్యోతి, కందుల వీరయ ్య, పెద్ది శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు అన్ని శాఖల అధికారులు, కార ్యదర్శులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# పొట్టేవానితండా గ్రామ సర్పంచ్ ఘన సన్మానం

*పెద్దవూర, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:*

పొట్టివాణితండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా 5 సంవత్సరాలు విజయవంతం గా పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి వీడ్కోలు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రూపారెడ్డి గారు మరియు ఉపాద్యాయులు శ్రీ ఇరుమాది పాపిరెడ్డి గార్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారి సేవలు కొనియాడారు. అలాగే గ్రామ ఉపసర్పంచ్ రమావత్ విజయ దాశ్రు గారిని కూడా ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులు ఇష్టంతో చదవాలి

**-ఎమ్మెల్యే మురళినాయక్**

*మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త*

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరో హించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయకన అన్నారు. శనివారం స్థానిక ఫాతిమా స్కూల్ 45వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాతిమా హైస్కూల్‌కు జిల్లాలో మంచి పేరు ఉందని గత 45సంవత్సరాల నుండి అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఉందన్నారు. అదేవిధంగా విద్యార్థులు కూడా నేటి పోటీప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే అది చదువుతోనే సాధ్యం అన్నారు. నిత్యం వేలమంది విద్యార్థులకు బోధిస్తూ వారు ఉన్నత శిఖరాలను అదిరోహించడంలో కృషిచేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృం దాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాటశాల



ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పెషలాఫీసర్ల పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాలి

**ఫిబ్రవరి 7 నుండి 15 వరకు పారిశుద్య డ్రైవ్**

**త్రాగునీటి ఇబ్బందుల రాకుండా చర్యలు తీసుకోవాలి**

**ఈజీఎస్ పనులు త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి**

**పంచాయతీ రాజ్, గ్రామీణావృద్ధి శాఖ మంత్రి సీతక్క**

*ములుగు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :*

ప్రత్యేక అధికారుల పాలనలో ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి సీతక్క, పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సర్పంచుల పదవీ కాలం ముగిసిన సంద ర్భంగా గ్రామాలకు స్పెషలాఫీసర్‌లను ప్రభుత్వం నియ మించిందని, తిరిగి సర్పంచుల ఎన్నికలు జరిగేంత వరకు కొనసాగుతారని ఆమె పేర్కొన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక బద్దంగా చర్యలు



తీసుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేసిన పనులు త్వరిత గతిన గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 7 నుండి 15 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలను, యువతను, మహిళలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. గ్రామాలలో మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే వచ్చే నష్టాలను ప్రజలు తెలియజేయాలని ఆమె పేర్కొన్నారు. మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫాంలు స్వయం ఉపాధి మహిళా సంఘాల ద్వారా కుట్టించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీ డైరెక్టర్ హనుమంత రావు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని నాగ పద్మజ, జడ్పీ సీఈఓ ప్రసూనా రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన ఐదుగురు టిఆర్ఎస్ కౌన్సిలర్లు

**నర్సంపేటలో టిఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ**

*నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

నర్సంపేటకు చెందిన ఐదుగురు మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. దీంతో నర్సంపేటలో బిఆర్ఎస్ పార్టీకి కొంత మేరకు గండిపడింది. ఇటీవల కాలంలో మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టిన దృష్ట్యా 14మంది కౌన్సిలర్ల అవిశ్వాసం పెట్టిన అనంతరం వీగిపోతుందనే అనుమానంతో మున్సిపల్ సమావేశానికి దూరంగా ఉన్నారు. చైర్మన్‌పై పెట్టి అవిశ్వాసంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అనుసరించిన విధానానికి నిరసనగా 14మంది కౌన్సిలర్లు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ క్రమంలో ఐదుగురు కౌన్సిలర్లు అయిన జుర్రు రాజు, శీలం రాంబాబు, మినుముల రాజు, గోల్యానాయక్ కవితలతో పాటు బిఆర్ఎస్ యువనేత రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు



కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌ల ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు వెళ్లి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఇదిలా ఉంటే నర్సంపేట బిఆర్ఎస్‌లో ఏర్పడిన అనిశ్చితి రానున్న రోజుల్లో ఎటుదారితీస్తుందో అని మిగిలిన కౌన్సిలర్లు తిరిగి సొంత పార్టీలో కొనసాగుతారా... లేక వేరే పార్టీకి పోతారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*కలెక్టరేట్ (మట్టేవాడ), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*

రానున్న సేవికాలం దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని పట్టణంతోపాటు గ్రామాలలో ఎక్కడ కూడా తాగునీటి సమసయ తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావుతో కలిసి ములుగు జిల్లానుంచి అన్ని జిల్లాల కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ దృశ్య మాధ్యమ నిర్వహించగా కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులకు మంత్రి మార్గనిర్దేశం చేశారు. ఇకపై గ్రామపంచాయతీలను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉందని, ముఖ్యంగా రానున్న సేవిలో తాగునీటికి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకదృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఈనెల 7నుంచి



15వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. 15న గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు, యువకులతో సమావేశం ఏర్పాటు చేసి సామాజిక అంశాలపట్ల అవగాహన కల్పించాలని కోరారు. గ్రామంలో ఉపాధిహామీ పథకం పనులను వేగవంతం చేయాలని, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో అందుబాటులో ఉండాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సరపంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రానున్న వేసవికాలంలో జిల్లాలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిశుద్ధి నుంచి మొదలు ఇంటింటికి సరఫరా అయ్యేదాకా ఎలాంటి సమస్యలు ఉన్నాయో



తనిఖీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యలపై సమగ్ర నివేదికను అందించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవోరాంరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సంపత్‌రావు, మిషన్‌భగీరథ ఎస్సీ రాములు, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

*కురవి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త*



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు శనివారం మండల జర్నలిస్టులు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనయక్‌ను కలసి విన్న వించారు. మండలవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటా యించా లని తదితర సమస్యలను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే ఇళ్లస్థలాలకు ప్రొసిడింగ్ కాపిలు ఏమైనా ఉన్నాయా అని జర్నలిస్టులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సంవత్సరం తర్వాత ఇట్టి విషయంపై చర్చిద్దామని జర్నలిస్టులకు తెలిపారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్, మండల జర్నలిస్టులు భర్తపొరపు వీరన్న, నద్దులూరి మహేష్, ఆమెడ శ్రీధర్, బాలగాని నవీన్, సంగెం నాగరాజు, గుంటి సురేష్, రాజు, తేజ, ప్రమోద్, ఆమెడ నాగరాజు, రోశయ్య, సహదేవ్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారంకై కృషిచేస్తా

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*కురవి,ఫిబ్రవరి3,ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న మంచినీటి, సీసీరోడ్ల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆయా గ్రామాల ప్రజలు గ్రామ సమస్య లను తనవద్దకు తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలందరికి న్యాయం జరుగుతుందని పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటిలు అర్హులకు అందే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటిలను అమలు చేశామని త్వర లోనే మిగిలిన గ్యారెంటిలను కూడా అమలు చేస్తామన్నారు.కాంగ్రెస్ నాయకులు వీరభద్రంగౌడ్, నారాయణ రాజేంద్ర కుమార్, రామునాయక్, శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*కలెక్టరేట్ (మట్టేవాడ), ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :*

ఈనెల 5వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కార్యాలయానికి రాకూడదని కోరారు.

# 21వ డివిజన్‌లో నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం

**పాల్గొన్న ఆరోగ్యశాఖ అధికారులు, కార్పొరేటర్**

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 03, (ప్రభాతవార్త)*

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరూ నమోదు చేసుకోవాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయుల నుంచి గాని అంగన్‌వాడీ వర్కర్ల నుంచి ఏటా పేగు పురుగులకు చికిత్స పొందే రోజు ఫిబ్రవరి 12న వరంగల్ ఎల్బీనగర్‌లో నిర్వహించనున్నారు. పోచమ్మ మైదాన్ 21వ డివిజన్ ఎల్బీ నగర్ బిఆర్ఎస్ కార్యాలయంలో కార్పొరేటర్ మహ మ్మద్ ఫుర్ఖాన్ హమ్మద్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మౌనిక, మెడికల్ ఆఫీసర్ మసూద్, హెల్త్ సూపర్‌వైజర్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం 2017లో ఒకటి నుంచి 19 ఏండ్ల లోపు



పిల్లలందరికీ నులిపురుగుల నివారణకు ప్రారంభించింది. జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం అన్ని రాష్ట్రాల, కేంద్రప్రాంతంలోని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10న జరుపు కుంటున్నారని తెలిపారు. ఫిబ్రవరి 15న మాస్‌ఆఫ్‌డేతో పాటు కొన్ని రాష్ట్రాలు కూడా వారి పురుగుల ప్రాబ ల్యాన్ని బట్టి జరుపుకుంటారు. డాక్టర్ మసూద్ మాట్లాడుతూ దేశంలోని ప్రతిబిడ్డను నులి పురుగులు లేకుండా చేయాలని లక్ష్యంతో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ చొరవతో ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 836 మిలియన్లకు పైగా పిల్లలు ఇన్ఫెక్షన్ బారిన పడే ప్రమాదం ఉంది. ఆరోగ్య సంస్థ ప్రకారం భారత దేశంలో 1-14 ఏండ్ల మధ్యవయస్సుగల 241 మిలియన్ల మంది పిల్లలు పరాన్నజీవి పేగు పురుగుల ప్రమాదంలో ఉన్నారని తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం యొక్క లక్ష్యం 1 నుండి 19 ఏండ్ల మధ్య వయస్సు గల వారు అన్ని ప్రయివేటు, ప్రభుత్వ పాఠ శాలలో ఉచితంగా పేర్లు నమోదు చేసుకో



వాలన్నారు. అంతేకాకుండా పాఠశాలలు, అంగన్ వాడీల ద్వారా వారి ఆరోగ్యసంబంధిత పోషక ఆహారాన్ని మెరుగుపరచడం అలాగే, పేగు పురుగుల ఇన్ఫెక్షన్ వ్యాప్తి అరికట్టడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌యూత్ నాయకులు, కన్న బోయిన ప్రదీప్ కుమార్, ఆరోగ్యశాఖ అధి కారులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## డివిజన్‌లో ఘనంగా కార్పొరేట్ జన్మదిన సంబరాలు

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 03, (ప్రభాతవార్త)*



గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ బస్వ రాజు కుమార స్వామి జన్మదిన వేడుకలు శనివారం జరిగాయి. ఆయన నివాసం వద్ద డివిజన్ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ కేక్‌కట్ చేయగా డివిజన్ నాయకులు, సన్నిహితులు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి

**- బమ్మెర పోతన భాగవతం ఎంతో గొప్ప రచన**
**- తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.శ్రీనివాసరావు**

*పాలకుర్తి, ఫిబ్రవరి3 (ప్రభాతవార్త) :*

గ్రామాభివృద్దే దేశాభివృద్ధి అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, జనగామ జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ జె.శ్రీనివాసరావు అన్నారు. పాలకుర్తి, బమ్మెర పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయన పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, బమ్మెర పోతన సమాధిని సందర్శించారు. అలాగే జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన అగ్రి లీగల్ ఎయిడ్‌సెల్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే మొదటిసారిగా అగ్రి లీగల్ ఎయిడ్‌సెల్‌ను తెలంగాణ హైకోర్టు ద్వారా పాలకుర్తిలో స్థాపించడం చాలా గర్వకారణమన్నారు. పాడి, భూ సమస్యల గురించి, అలాగే రైతులకు ప్రతీ చట్టం గురించి అవగాహన కల్పించడానికి ఈ సెల్ ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు భూమి చట్టాల గురించి వారి సమస్యల గురించి ఈ సెల్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు.



రైతులు ఉంటేనే ప్రజలకు ఆహారం దొరుకుతుందని అన్నారు. అనంతరం బొమ్మెర గ్రామపంచాయతీని సందర్శించి బొమ్మెర పోతన సమాధికి పూలమాలలు అర్పించారు. బొమ్మెర పోతన భాగవతం ఎంతో గొప్పరచన అన్నారు. ఈ ప్రాంతాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అంతకుముందు పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా కోర్టు న్యాయమూర్తి డి.రవీందర్ శర్మ, సీనియర్ సివిల్ న్యాయమూర్తి సి.విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌న్యాయమూర్తి, ఈ.సుచరిత, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో రామమూర్తి, న్యాయాధికారులు పాల్గొన్నారు.

## కోటగుళ్లను సందర్శించిన నెదర్‌లాండ్ దేశస్థులు

*గణపురం, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాల యం కోటగుళ్లను శనివారం నెదర్‌లాండ్ దేశస్థులు సందర్శించారు. రాష్ట్రం లోని పర్యాటక ప్రాంతాలను సందర్శి స్తున్న క్రమంలో వరంగల్ వేయి స్తంభాల దేవాలయం రామప్ప, లక్నవరం ప్రాంతాల సందర్శన అనంతరం కోటగుళ్లను సందర్శించారు. ఈసంద ర్భంగా ఆలయ శిల్ప సంపదను ఫోటోలు, వీడియోలలో చిత్రీకరించుకున్నారు. నెదర్‌లాండ్‌కు చెందిన లెదర్‌వాక్, నితినలు ఆలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

# ప్రతిభ క్యాన్సర్ హస్పిటల్‌లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 03, (ప్రభాతవార్త)*

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎం.సాయికుమార్ ప్రతిభ క్యాన్సర్ హాస్పిటల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ



సదస్సులో న్యాయమూర్తి ఎం.సాయికుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. మనరోజు వారీ జీవన శైలిలో మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామంతో పాటు నిత్యం వాకింగ్ వల్ల క్యాన్సర్ మహమ్మారిని జయించవచ్చనని తెలిపారు. క్యాన్సర్ చికిత్స కొరకు ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో



ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్ మహమ్మారి నుండి కోలుకున్న వారిని ఉదాహరణగా తీసుకుని ధైర్యంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని, సరైన ఆరోగ్య నియమ నిబంధనలు పాటిస్తే క్యాన్సర్‌ను ఎదుర్కోవచ్చుని తెలిపారు. అనంతరం న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, అసిస్టెంట్ కౌన్సిల్ ఆర్.రజని, ప్రతిమ ఆస్పత్రి డైరెక్టర్ అవినాష్ తిప్పని, ఎంజిఎం మోహన్, హాస్పిటల్ సిబ్బంది, వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైన్‌లో విజ్ఞాన కళామహోత్సవ సంబరాలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :*



వరంగల్, హన్మకొండ, కాజీపేట త్రినగరిలో ఫైనింగ్ – ఫైన్ విజ్ఞాన కళ మహోత్సవ సంబరాలు నయీమ్‌నగర్ బ్రాంచ్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీయడానికి మన సంస్కృతి సంప్రదాయాలపై పాఠశాలలో వివిధ ప్రదర్శనలతో విద్యార్థులు వారి నైపుణ్యతను వెలిబుచ్చారు. పిల్లలకు విద్యతోపాటు కనుమరుగవుతున్న మన ఆచార వ్యవహారాలు సంస్కృతిపై అవగాహనను పెంపొందించేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫైన్ విద్యాసంస్థల అధినేత మూగల కుమార్ యాదవ్ వీక్షించి పిల్లల మానసిక పురోగతికి దోహం చేస్తాయని పిల్లలను ప్రశంసించారు. అదేవిధంగా డైరెక్టర్ రాజేంద్రకుమార్ పిల్లల్లో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తియుక్తులను వెలికి తీయడానికి సరైన వేదికక పాఠశాల అని కొనియాడారు. అలాగే డైరెక్టర్ రమ పిల్లల ప్రదర్శన అద్భుతంగా మన సంస్కృతిని తరతరాలకు వ్యాపింప చేసేలా ఉన్నాయని తెలిపారు. ఫైన్ నయీంనగర్ ప్రధానోపాధ్యాయురాలు కవితరాణి ఈ కార్యక్రమం పిల్లల్లో అన్ని విధాల గుణాత్మక విలువలను అందించేందుకు నిర్వహించామన్నారు. విజేతలకు బహుమతులను అందచేశారు. కార్య క్రమంలో ఫైన్ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బోధన భోధనేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## ఈసం నారాయణకు ఘనసత్కారం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త) :*

కేయూ జంతుశాస్త్ర విభాగం నూతన బోర్డ్ ఆఫ్ స్టడీ చైర్మన్ (బీఓఎస్) నియమితులైన ఆచార్య ఈసం నారాయణ శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జంతుశాస్త్ర విభాగాన్ని సందర్శించిన సందర్భంగా కళాశాల జంతుశాస్త్ర విభాగం అధ్యాపకులు ఆచార్య నారాయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల జంతు శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ లక్ష్మారెడ్డి, డా.వినీత, డా.అచ్చయ్య, డా.బిక్షపతి, ా.బాలకృష్ణ, డా. శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# ప్రమాదాలకు నెలవు జనగామలోని దయానిలయం చౌరస్తా

జనగామ టౌన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త : జనగామలోని హన్మకొండ రోడ్డులోగల దయానిలయం-పోలీస్‌క్వార్టర్స్ దగ్గరలోని నేషనల్ హైవే రోడ్డుపై ఏర్పడిన గుంత చాలాకాలంగా పూడ్చకుండా అలాగే ఉంది. దీనిని మున్సిపల్ అధికారులు గానీ ఆర్ అండ్ బి అధికారులు గానీ ఎవరూకూడా పట్టించుకోకపోవడంతో వాహనచోదకులకు ప్రమాదఘంటిలు మోగిస్తున్నాయి. ఇదే ప్రాంతంలో గడిచిన కొద్దిసంవత్సరాల నుంచి కొంతమంది ప్రమాదవశాత్తు మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయి.అయినా కూడా ఆర్ అండ్ బి అధికారులకు కానీ మున్సిపల్ అధికారులకు కానీ అలసత్వం ప్రదర్శిస్తూ ఈ గుంత పూర్చకపోవడం వలన రాత్రి సమయాల్లో ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. తాజాగా శనివారం



పాలకేంద్రం ప్రాంతానికి చెందిన హరిభూషణ్ అనే వ్యక్తి మధ్యాహ్నం భోజన విరామ సమయానికి తన పనులు ముగించుకొని తన గృహానికి వెళ్లే సమయంలో ఈ గుంతలోపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే ఈ సమస్యపైన స్పందించి ఆ గుంతపూడ్చి బీటీరోడ్డు వేయగలరని ఈ రోడ్డుగుండా ప్రయాణించే వాహన చోధకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ



దేవరుప్పుల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జె.శ్రీనివాసరావును పాలకుర్తి మండలకేంద్రంలోని మిషన్ భగీరథ గెస్ట్‌హౌస్‌లో శనివారం దేవరుప్పుల ఎస్ఐ కొంగరి శ్రావణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## శ్రీబుగులు వేంకటేశ్వర స్వామివారి వారకళ్యాణం

చిల్పూర్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో స్వామివారి వారకళ్యాణంను శనివారం అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కళ్యాణానికి భక్తులు పట్టణాలు వివిధ గ్రామాల నుంచి అధికసంఖ్యలో పాల్గొని కన్నుల పండువగా తిలకించారు. స్వామివారి కళ్యాణం అనంతరం అన్నదాతలు రాజస్థాన్ వాస్తవ్యులు పోవరం చంద్రకళ, విష్ణుప్రియ, శ్రీకుందన్‌సింగ్, శ్రీ ఓటిసింగ్-జోస్నదేవి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, వరుణ్‌కుమార్ చార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, వీరన్న, విశాల్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి జన్మదిన వేడుకలు

పాలకుర్తి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి జన్మదిన వేడుకలకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనువరాలు చిట్యాల సంధ్యారాణిచే కేక్ కట్‌చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్, టెన్త్ విద్యార్థులకు పరీక్షప్యాడ్‌లు, పెన్నులు పంపిణీచేశారు. అలాగే రాజీవ్‌చౌరస్తాలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ కార్యవర్గ సభ్యులు గంగు కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడురాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, భార్గవ్, ఎర్రబెల్లి రాఘవరావు, హరీష్, పుష్పలత, నాగన్న తదితరులు పాల్గొన్నారు.



## మండలస్థాయి ప్రజ్ఞోత్సవం 2024పోటీలు

పాలకుర్తి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :



పాలకుర్తి మండల విద్యావనరుల కేంద్రంలో మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన మండలస్థాయి ప్రజ్ఞోత్సవ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల ఆటలు, పాటల పోటీలను చూసి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎందులోనూ తీసిపోరు అని నిరూపించారన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు చేసిన బృంద నృత్యాలు, పాటలు, డ్రాయింగ్ కాంపిటీషన్‌లో మొత్తం 11విభాగాలలో మొదటి, ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులకు బహుమతులు అందచేసి విద్యార్థుల ఔన్నత్యాన్ని కొనియాడారు. కార్యక్రమంలో సభ అధ్యక్షులు పోతుగంటి నర్సయ్య, గౌరవ అతిథులుగా చంద్రభాను డీసీఈబి సెక్రటరి, బి.శ్రీనివాస్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి, అసిస్టెంట్ సెక్రటరీ డీసీఇబి రమరాజు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభరాణి, వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, మరియా జాత్రుత, ఇమ్మడి అశోక్, రాజిరెడ్డి, తండ మల్లయ్య, గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ గృహ వినియోగదారులు సబ్సిడీ విద్యుత్ వినియోగించుకోవాలి

- ఏడీఈ మనోహర్‌రెడ్డి

రఘునాథపల్లి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :



గృహ విద్యుత్ ఎస్సీ,ఎస్టీ వినియోగదారులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ విద్యుత్‌సద్వినియోగం చేసుకోవాలని రఘునాథపల్లి సబ్‌డివిజన్ ఏడీఈ మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మంగళిబండతండా గ్రామంలోని ఎస్సీ,ఎస్టీలకు సబ్సిడీ విద్యుత్‌పై అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులు కులధ్రువీకరణ పత్రం ఇస్తే వారికి వంద యూనిట్ల వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని అందుకు ఎస్సీ,ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రవీందర్, సిబ్బంది వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఆర్థికసాయం

పాలకుర్తి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :



పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి జన్మదినం సందర్భంగా పాలకుర్తి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన కమ్మగాని సోమయ్య తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, గాదెపాక భాస్కర్, పారుపల్లి యాకూబ్‌రెడ్డి, కామారపు సునీల్, గడపురం భాస్కర్, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో డిగ్రీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటునమోదు

తరిగొప్పుల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :



బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ సహకారంతో మండలకేంద్రంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ స్థానాలలోగల డిగ్రీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియ శనివారం నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యావంతులకు సమాజంపట్ల ఎక్కువ బాధ్యత ఉంటుందని, అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పాల్గొనడానికి ఓటరుగా నమోదు అవ్వాలని అన్నారు. గత ఎన్నికల్లో ఓటునమోదు చేసుకున్న వారు, 2020నవంబరు లోపు డిగ్రీ, సమానమైన డిగ్రీ డిప్లమాపూర్తి చేసుకున్నవారు ఈనెల 6లోపు ఆన్‌లైన్ ద్వారా లేక ఫామ్ 18ద్వారా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామబ్రహ్మచారి, కొన్నెరాజు, పట్టభద్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజ్ఞోత్సవ వేడుకలు

తరిగొప్పుల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఇన్‌చార్జి ఎంఈవో , ప్రధానోపాధ్యాయుడు వాంకర్ రామచందర్ ఆధ్వర్యంలో మౌళిక భాష గణిత అభ్యసన సామర్థ్య, మండలస్థాయి ప్రజ్ఞోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో మండలంలోని అన్ని గ్రామాల ఎంపీపీఎస్, యుపీపీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయ దంతోపాటు పైస్థాయిలో భయం లేకుండా పాల్గొంటారని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, ఆటలు, పాటలు, నాటికలు, జనరల్ నాలెడ్జ్, గ్రూప్ డ్యాన్స్‌లు, తదితర విధాల పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు.

# తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చాలి

### సాహితి కళాశాల వార్షికోత్సవ వేడుకలలో సిఐ అంజలి

### అబ్బురపరిచిన విద్యార్థినీల నృత్యాలు

**ఖమ్మం విద్యావిభాగం,ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**





తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజలి శనివారం పేర్కొన్నారు. ఖమ్మంలోని ఐఎంఏ హాల్‌లో సాహితీ జూనియర్ కళాశాల 8వ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ అంజలి, ఇతర అతిథులు తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ.... విద్యతో పాటు నైతిక విలువల బోధించాలని, క్రీడలలో ఇతర రంగాలలోను మంచి ప్రావీణ్యం కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఉత్తమములుగా తయారు చేయటానికి యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమని పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవత్మాకమైన మార్పులకు అనుగుణంగా ఆధునాతన పద్ధతులను అవలంభించి విద్యా బుదు9లు విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలనీ, చదువుతో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభకు మరింత పదును పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరీ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ కొండ వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## కేసిఆర్‌ను కలిసిన దాస్యం వినయ్‌భాస్కర్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో కేసిఆర్ పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి అడుగు పెట్టారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి ప్రసాదం అందించిన మాజీ చీఫ్‌విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్. కొట్లాది మంది తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధానత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇటీవల పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టడంతో నందినగర్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ భద్రకాళి అమ్మవారి ప్రసాదాన్ని అందించి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ప్రజాక్షేత్రంలో ఉండేవిధంగా అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని తెలుపుతూ తెలంగాణ రాష్ట్రానికి కేసిఆర్ శ్రీరామ రక్ష అని ప్రతిపక్షంలో ఉన్న ప్రభుత్వంలో కేసిఆర్ ద్యాస అంత తెలంగాణ ప్రజలు రాష్ట్ర అభివృద్ధిపేనే అని తెలిపారు.



## పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుతనం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ బిల్లు రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు వాటాలు అమ్మడం, ప్రైవేట్ పరం చేయడం ఆపాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మిట్ చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం శాఖలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్ని భర్తీ చేయాలనే డిమాండ్స్‌తో దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రామయ్య అన్నారు. శనివారం స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కమిటీ సమావేశం కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామయ్య పాల్గొని, మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, అదేవిధంగా గ్రామీణ ప్రాంత బంద్‌లో రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కే.శ్రీనివాసు, నాయకులు పెరబోయిన వెంకన్న, బొమ్మకంటి రమేష్, ప్రభాకర్, గడల నారాయణ, కిన్నెర నారాయణ, ఎన్.శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సహకారశాఖ అధికారి ఆదేశాలు ఖాతరు చేయరా

### - చైర్మన్ కుర్చీలో కూర్చోవడం సహకార చట్ట వ్యతిరేకం

### - ప్రస్తుత డిసియంయస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



**ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 03:**

డిసివో ఆదేశాలు లేకుండా డిసియంయస్ చైర్మన్ కుర్చీలో కూర్చోవడం సహకార చట్ట వ్యతిరేకమని ప్రస్తుత డిసియంయస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రశ్నించారు. శనివారం ఈ మేరకు పత్రికలకు విడుదల చేసిన సారాంశం వివరాలు ఇలా ఉన్నాయి. మాజీ డిసియంయస్ చైర్మన్ సహకార చట్టానికి విరుద్ధంగా వ్యవహరించడం మంచి పద్ధతికాదని ఇటీవల తాను నూతన చైర్మన్‌గా పదవీబాధ్యతలు చేపట్టానని గుర్తుచేశారు. గత చైర్మన్ డిసిసిబిలో తీసుకున్నటువంటి రుణాలు చెల్లించక సహకార అధికారులు విచారణ అనంతరం వాయిదా మీరిన బకాయి చెల్లించక పోవడంతో అతను పదవిని కోల్పోయారని వివరించారు. చట్టానికి లోబడి డిసివో ఇచ్చినటువంటి ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో కేసు ఉండగా ట్రిబ్యూనల్ కు వెళ్లడం ధిక్కారమని తప్పుదోవ పట్టించడమే అవుతుందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. గతంలో ట్రిబ్యూనల్ కోర్టుకు వారు తప్పుడు సమాచారం ఇచ్చారని డిసియంయస్ వైస్ చైర్మన్‌గా ఉన్నటువంటి తనను మార్పుచేశారని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీన వరంగల్ ట్రిబ్యూనల్ కోర్టులో కౌంటర్ వేసే అవకాశం తమకు ఉందన్నారు. హైకోర్టులో కేసు పెండింగ్‌లో వున్న విషయాన్ని ట్రిబ్యూనల్‌కు తెలపకుండా కేసు వేశారని చెప్పారు. డిసియంయస్‌లో ఇప్పటికే అవినీతి ఆరోపణలపై జివో నెంబరు 51 ప్రకారం విచారణ జరుగుతుందన్నారు. హైకోర్టును ట్రిబ్యూనల్ కోర్టును తప్పుదోవ పట్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతు తాము కూడా హైకోర్టును ట్రిబ్యూనల్ కోర్టును కోరతామని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ

### -ముఖ్యఅతిథిగా కలెక్టర్ వీపీ గౌతమ్ కుమార్

### -దివ్యాంగులకు చేయూతనిస్తున్న ఎన్ఆర్ఐ ఫౌండేషన్(డిఎన్ఎఫ్) సేవలు అభినందనీయం: కలెక్టర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

కృషి భవన్ రోడ్డులోని డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్(డిఎన్ఎఫ్) సంస్థ కార్యాలయం గణేష్ బోనాల నిలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ కుమార్ పాల్గొని, 25 మంది దివ్యాంగులకు రూ.3లక్షలు విలువచేసే వీల్ చైర్స్‌లను, ఎస్‌బిఐటీలో బీటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థినికి రూ.50వేలు విలువచేసే ఒక లాప్టాప్‌ను అందించారు. దివ్యాంగులకు, పేద విద్యార్థులకు, నిరుపేద మహిళలకు ఎన్నారై ఫౌండేషన్ వారు వివిధ రకాల సేవలతో వారి జీవితాల్లో వెలుగులు నింపటం అభినందనీయమని ఖమ్మం జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం ఉదయం ఎన్నారై ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వం తరపున దివ్యాంగులకు అనేక సేవలను సహాయ కార్యక్రమాలను అందిస్తున్నప్పటికీ డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ద్వారా ఇలా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం వల్ల దివ్యాంగుల జీవితాలకు లబ్ధి చేకూరుతుందని ఫౌండేషన్ వారు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను ప్రస్తావిస్తూ అభినందించారు. అనంతరం ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బయ్యన బాబురావు, ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ, ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావులు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ గౌతమ్ కుమార్ సూచన మేరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి మాకు అవకాశం దొరికిందని, ఇంకా సుమారుగా వందమంది దివ్యాంగులకు వీల్ చైర్‌లు అందించడానికి సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, మిక్కిలినేని నరేంద్ర చౌదరి, కోశాధికారి పసుమర్తి రంగారావు, కొంగర పురుషోత్తమరావు, కురివెళ్ల ప్రవీణ్, అన్నం శ్రీనివాసరావు, వాసిరెడ్డి శ్రీనివాస్, కళ్యాణపు సాంబశివరావు, అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, పద్మిని, వాసిరెడ్డి అర్జునరావు, ముదాలగర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## త్రీ టౌన్ సీఐను అభినందించిన బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్

**ఖమ్మం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :**

ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి రమేష్, ఎస్సై పి వెంకన్నలను శనివారం బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు, వారి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.... బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై కె నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ హెచ్ వీరబాబు, ట్రస్ట్ సభ్యురాలు కుక్కల ప్రవళిక, పంది వేణు, కె సైదులు, పడిశాల వీరస్వామి, కె కాశయ్య, గట్టికొండ చుక్కయ్య, సీతారాములు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.






# అద్దంకికి సముచిత స్థానం కల్పించాలి

**- మాల మహానాడు జిల్లా యూత్ అధ్యక్షులు బామండ్లపల్లి అశోక్**

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):*



తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమ నేత, కాంగ్రెస్‌పార్టీకి నమ్మిన బంటు, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని మాల మహానాడు జిల్లా యూత్ అధ్యక్షులు బామండ్లపల్లి అశోక్ కోరారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పార్టీకి కట్టుడి పని చేస్తూ వస్తున్నారన్నారు. పీసీసీ ప్రధాన కార్యదర్శిగా, మాల మహానాడు జాతీయ అధ్యక్షులుగా ఉన్న అద్దంకికి ఎమ్మెల్సీ/ ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు. మాల కుటుంబాలకు చెందిన వారంతా రాజకీయంగా వెనుకబాటుకు గురవుతున్నారని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

# మెపా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**- సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు జోడు ప్రదీప్**

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య న్యూసైన్స్ డిగ్రీ కళాశాలలో మెపా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు జోడు ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మెపా రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్‌లు హాజరవుతారని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పలు కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. మిగతా వివరాలకు 9705214964, 9701011801 అనే నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# కండువా మార్చి..క్యాంపునకు తరలిన కౌన్సిలర్..!?

**- చర్చనీయాంశంగా మారిన వైఖరి..**

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):*

బీఆర్ఎస్‌లో కౌన్సిలర్‌గా గెలిచి.. ఇటీవల కాంగ్రెస్‌లో చేరి కండువా మార్చిన ఓ కౌన్సిలర్ తిరిగి బీఆర్ఎస్ నేతలు చేపట్టిన క్యాంపుకు తరలివెళ్లినట్లు తెలిసింది. భూపాలపల్లి మునిసిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ కోసం అటు బీఆర్ఎస్.. ఇటు కాంగ్రెస్ ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ నుంచి గత నాలుగు రోజుల కిందట భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షములో ఆరుగురు కౌన్సిలర్లు, ఇద్దరు కోఆప్షన్ మెంబర్లు హస్తం గూటికి చేరారు. దీంతో కాంగ్రెస్‌కు 13 మంది కౌన్సిలర్ల బలం చేకూరినట్లు అయింది. అయితే, అవిశ్వాసం దిశగా కాంగ్రెస్ పావులు కదపడంతో.. మరో ముగ్గురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా పార్టీ మారుతారనే బహిరంగ చర్చ సాగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉన్న 14 మంది కౌన్సిలర్లంతా క్యాంపు బాట పట్టారు. ఇక ఒక్కరూ కూడా చేజారీపోకుండా ఉండేందుకు ఇందుకు తెర లేపగా.. ఇటీవల బీఆర్ఎస్ కండువా మార్చిన ఆ కౌన్సిలర్ కూడా క్యాంపుకు తరలెళ్లడం చర్చనీయాంశమైంది. బలవంతంగా క్యాంపుకు తరలించారా.. లేక మళ్లీ కారెక్కేందుకు ఆ కౌన్సిలర్ క్యాంపుకు వెళ్లారా అనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతోంది. క్యాంపులోనే మళ్లీ కండువా మారుస్తాడా అనే గుసగుసలు కూడా వినబడుతున్నాయి. మొత్తంగా అధికారం ఉన్నప్పుడు అనిగిమనిగి ఉన్న కౌన్సిలర్లు.. ప్రభుత్వం మారాక వారు వ్యవహరిస్తున్న తీరు మాత్రం జనాల్లో చెడ్డపేరునే తెచ్చి పెడుతుందనడంలో అతిశయోక్తి లేదు.

# ఇంటి ఆహారానికి హాయ్.. జంక్ ఫుడ్‌కు బై..!

**- ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్**

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త):*

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్‌కాలనీ మసీదు సమీపంలో గల ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో శనివారం నిర్వహించిన హోమ్ మేడ్ ఫుడ్ ఫెయిర్ కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. ఇంట్లో తయారు చేసిన ఆహారానికి హాయ్.. జంక్ ఫుడ్‌కు బై.. అనే నినాదంతో నర్సరీ నుంచి 9వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు, చిన్నారులకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇంట్లో తయారు చేసిన ఆహారం తింటే కలిగె ప్రయోజనాలను వివరించారు. అలాగే, జంక్ ఫుడన తీసుకుంటే వచ్చే నష్టాలను పాఠశాల యాజమాన్యం చిన్నారులకు వివరించింది.




**- రోడ్డు భద్రతాపై అవగాహన**

రోడ్ సేఫ్టీ అండ్ ట్రాన్స్ పోర్టు అవర్నెస్ కార్యక్రమాన్ని సైతం ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా రోడ్ క్రాస్ చేసే విధానం, డ్రైవింగ్ చేసూనత సెల్‌ఫోన్ మాట్లాడరాదు అని, సీట్‌బెల్టు ధరించాలని, హెల్మేట్ తప్పక వాడాలనే ట్రాఫిక్ రూల్స్‌ను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రవాణాశాఖ అధికారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, కరస్పాండెంట్ కరుణాకరన్, డైరెక్టర్లు సంగీత, శ్రీనివాసరావు, హెడ్‌మాస్టర్ అరుణ్ జార్జ్, అధ్యాప బృందం పాల్గొన్నారు.

# కార్పెంటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*



శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ సభ్యుడైన దంతోజుఏకాంబరం అనారోగ్యంతో ఇబ్బందులు పడడంతో వారి కుటుంబ సభ్యులకు శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షుడు నరసింహ చారి చేతుల మీదుగా రూ.5వేలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అప్పారి రాము, అధ్యక్షుడు ఏ.మధుసూదన చారి, ఉపాధ్యక్షులు ఇల్ల సత్యనారాయణ, సహాయ కార్యదర్శి చాట్ల శ్రీను, కోశాధికారి కదర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన చిన్నారులు

**-ఘనంగా రాహుల్ కల్చరల్ అండ్ ఎడ్యుఫెస్ట్ వేడుకలు**

*చర్ల ప్రభాతవార్త:*



రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో శనివారం నిర్వహించిన కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన నృత్యాలు దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన నేతల వేషదారణలో చిన్నారులు బళా అనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వర్మరాజు మాట్లాడుతూ.. పిల్లలకు చదువుతో పాటు వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. రాహుల్ చిన్నారులు విజ్ఞానం యొక్క విలువలను సహజ వనరుల ప్రాముఖ్యత గిరిజన నృత్యాలు రైతు పడుతున్న కష్టాలు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే స్కిట్స్ పలువురిని అలరించాయి.




పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ డిన్ కుమార్ ప్రతిభాలు కార్యక్రమాన్ని అందుబాటులో లేకున్నా వారి సందేశాన్ని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సభా పూర్వకంగా వినిపించారు. ఇంతటి కార్యక్రమాన్ని ఘణ విజయంగా పూర్తి చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ వర్మరాజును, ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# శ్రీరామనవమి జరుపుకునే పెద్ద బావి రోడ్ నెంబర్ వన్ దగ్గర గోటి తలంబ్రాల కార్యక్రమం

*చర్ల ప్రభాతవార్త:*



భద్రాచలంలో ప్రతి సంవత్సరం జరిగే వేడుక శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని దర్మాజాగరణ సమితి జిల్లా సహ ప్రముఖ మెదూరి సుబ్రమణ్యం, ప్రవీణ్ నగర కార్యవాహ ఈ సంవత్సరం చర్ల కేంద్రంగా పలుచోట్ల గోటి తలంబ్రాలు ఇచ్చి శ్రీరామనవమికి అవి రాముల వారి సన్నిధికి చేర్చాలని, సామూహికంగా కలిసి శ్రీ రామ జపం చేసుకుంటూ గోటి తలంబ్రాలు వొలవాలని సూచన చేశారు. రామకోటి రాయటానికి పుస్తకాలు ఇచ్చి వెళ్లారు. ఈ కార్యక్రమం పాత చర్ల ఆంజనేయ స్వామి గుడి దగ్గర, ప్రతి సంవత్సరం శ్రీరామనవమి జరుపుకునే పెద్ద బావి రోడ్ నెంబర్ వన్ దగ్గర ఈ కార్యక్రమం జరిగింది. భక్తులు వీర్రాజు రోడ్ నెంబర్ వన్ కమిటీ, గోరంట్ల వెంకటేశ్వరరావు, దల్లిసత్యనారాయణ, శోభన్, గొంది ప్రసన్న కుమారి, పెద్దాడ ఆశాలత, కందాల లలిత భార్గవి, కుక్కడపు సాహితి, పాసి కంటి శ్రీదేవి, బొజ్జ రాధిక, పుల్లారెడ్డి భద్రాచలం, బీజేపీ సీనియర్ నాయకులు ముత్తారం రత్తయ్య, వలబోజు సుదర్శన చారి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

**-సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేత**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని, ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేద్దామని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికులు శనివారం భద్రాచలం మండల ఎంఈఓ సమ్మయ్యకు సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగు నెలలుగా చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గత రెండు నెలలుగా కార్మికలుకు ఇవ్వవలసిన జీతాలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులు పనిచేస్తున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కూడా సమ్మె నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు పి.శివమ్మ, ఎం.రాజేశ్వరి, ఎం.సత్యవేణి, సిహెచ్.రమాదేవి, సిహెచ్.దమయంతి, అక్కల జ్యోతి, లక్ష్మి, నాగమణి, సుధా తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ బిల్లులు కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పంపించాలి

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

మిషన్ భగీరథ నల్లాల బిల్లులను కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కు పంపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు, బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు పిలుపునిచ్చారు. శనివారం ఇంటింటికి వివరాలు సేకరిస్తున్న మున్సిపల్ సిబ్బందిని మిషన్ భగీరథ బిల్లులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర నష్టానికి గురైయ్యారన్నారు. మిగులు బడ్జెట్‌తో మొదలైన తెలంగాణ రాష్ట్రం అప్పుల కుంపటిగా మారిందన్నారు. ఇంటింటికి భగీరథ నల్లాలు ఉచితంగా ఇస్తున్నామంటూ నమ్మబలికి డబ్బులు చెల్లించే విధంగా



బ్యాంకులతో ఒప్పందాలు చేసుకోవడం కేసీఆర్ మోసానికి నిదర్శనం అన్నారు. మిషన్ భగీరథ పైపుల వల్ల రోడ్లు, డ్రైనేజిలు ద్వసం అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోజరిగిన ప్రతి పనిని ఆంధ్రా గుత్తేదార్లకు ఇచ్చిన కేసీఆర్ కుటుంబం ప్రజలను వంచించిందన్నారు. మిషన్ భగీరథ డబ్బులు మొత్తం కేసీఆర్ కుటుంబం ఆస్తులు అమ్మి కట్టాలన్నారు. తెలంగాణలో ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందని ఆరు గ్యారెంటీల పథకాలు ప్రతి గడపకు చేరుతాయన్నారు. యువ నాయకులు, మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అనుక్షణం ప్రజల కోసం పాటుపడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. వారి నాయకత్వంలో వచ్చే పట్టభద్రులు పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. తోట సురేష్, మేనక రామరాజు, గుందోజు ఉమ, భారతమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్‌రెడ్డి

మరిపెడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్త



మండలంలోపి వెంకంపాడు మాజీ ఉపసర్పంచ్ తప్పెట్ల రామలింగం తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట గుగులోతు రాజు, పాక, రమేష్, మహేష్, సురేష్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## భద్రాచలం - చర్ల ప్రధాన రహదారికి మరమ్మత్తులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం టూ చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం నుండి ఆర్ అండ్ బీ అధికారులు శనివారం రహదారి మరమ్మత్తు పనులు చేపట్టారు. ఇటీవల ఆర్ అండ్ బీకు చెందిన ప్రధాన రహదారిపై అక్కడక్కడ గుంతలు ఏర్పడి పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో తూరుబాక గ్రామం నుండి మరమ్మత్తు పనులను ఆర్ అండ్ బీ శాఖ అధికారులు శనివారం చేపట్టారు. ఇటీవల కాలంలో ఇసుక లారీలు అధికంగా తిరగడం వల్ల రహదారి గుంతల మయంగా మారింది. రహదారి మరమ్మత్తులు చేపట్టడంపై పలువురు వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.



## టిపిటిఎఫ్ ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలి

మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

విద్యారంగ, సామాజిక సమకాలిన పరిస్థితుల అవగాహన కొరకు ఉపాధ్యాయుల్లో చైతన్యం కల్పించేందుకు ఫిబ్రవరి 11,12వ తేదీలలో ఖమ్మంలో జరిగి టిపిటిఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వేంనూరు పాఠశాలలో సంబందిత పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయిస్తూ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యావిధానం-2020లో విద్యలో ప్రైవేటీకరణ బలోపేతం అయ్యేవిధంగా ఉందని, సిలబస్ హేతుబద్దీకరణ పేరుతో విద్యలో అశాస్త్రీయ



అంశాలను చొప్పించ చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు సంబందించి ఏ సమస్య పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యారంగ హామిలన్ని త్వరితగతిన అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రాచకొండ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, ఉపాధ్యాయులు ఉప్పలయ్య, వాగ్య, శ్రీనివాస్, వీరన్న, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పదవి ఉన్నా లేకపోయినా ప్రజల సేవకున్నే



మరిపెడ,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

పదవి ఉన్నా లేకపోయినా గ్రామ ప్రజలకు సేవకున్నే అని ఉల్లెపల్లి మాజీ సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని ఉల్లెపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్‌గా ఐదుసంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం, ప్రజలు సర్పంచ్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ చేసే నాయకునికి పదవి అవసరం లేదన్నారు. నాయకులోలన సేవ చేసే గుణం ఉన్నప్పుడు ఆపదలో ఉన్న వారికి తప్పనిసరిగా సేవ చేస్తారన్నారు. గ్రామ ప్రజల వెంటే ఉండి నిత్యం వారికి సేవ చేయడమే నా కర్తవ్యం అన్నారు. ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

మహబూబాబాద్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా తొటి విద్యార్థులకు బోధించారు. ఎంఈవోగా రోహిత్, హెచ్.ఎంగా వెంకటవర్షిత్, ఉపాధ్యాయులుగా శ్రీప్రియ, తనుశ్రీ, స్వప్న, లాస్య, టెర్లినా, అసిఫా, అక్షయ, నిత్యశ్రీ, మమత, రవళి, జ్ఞానేశ్వరి, పల్లవి, చరణ్, శివ, పి.చరణ్, చందు,జశ్వంత్ లు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు గుగులోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో



దాగిఉన్న సృజనాత్మకతను, ప్రతిభను పెంపొందించుటకు, వారిలో ప్రేరణ కల్గించుటకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రోజారాణి, ప్రభావతిదేవి, సరిత,మంజులలు సమన్వయ కర్తలుగా నిర్వహించారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

మహబూబాబాద్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ లేదా హోటల్ పరిశ్రమలో ఫుడ్, బేవరేజ్ సర్వీస్ చేసిన అనుభవం ఉన్న వారికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22-27 మద్య వయస్సు ఉండి ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 5న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటి మేనేజ్‌మెంట్ హైద్రాబాద్ నందు జరిగే ఎంపిక ప్రక్రియకు తమ బయోడేటా, సంబందిత పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. అర్హత, అనుభవం కలిగి ఉండి పాస్‌పోర్టు కలిగి ఉన్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ యగు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ హైద్రాబాద్ వారి ద్వారా జపాన్‌లో నెలకు రూ.1లక్ష నుండి 1.5లక్షల వరకు ఆకర్షణీయ మైన వేతనంతో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్‌మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టోమ్‌కామ్ అభ్యర్థులకు సహాయం చేస్తుందని తెలిపారు. పూర్తి వివరాలకు హెచ్.ఆర్ మేనేజర్ 8125251408నెంబరును సంప్రదించాలన్నారు.

## ప్రజలు పరిశుభ్రతను పాటించాలి

**-ప్రజలకు అవగాహన కల్పించిన సంపూర్ణ సురక్ష మేనేజర్ రమేష్**

మహబూబాబాద్/చిన్నగూడూరు, ఫిబ్రవరి3,ప్రభాతవార్త



ప్రజలందరు ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రి సంపూర్ణ సురక్ష మేనేజర్ రమేష్ సూచించారు. శనివారం మండలంలోని జయ్యారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి దాసు అధ్యక్షతన వైఆర్ జి లింక్ వర్కర్స్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో విలేజ్ లెవల్ లోకల్‌బాడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ హెపటైటిస్ బి, సి, టిబి ఎస్టిఐ సుఖ లైంగిక వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్థాయిలో హెచ్ఐవి బారిన పడకుండా వారికి దిశానిర్ధేశం చేశారు. హెచ్ఐవి నాలుగు రకాలుగా వస్తుందని తల్లి నుండి బిడ్డకు, అసురక్షితమైన రక్తంతో, ఒకరు వాడిన సూదులు మరోకరు వాడడం, పరాయి వ్యక్తులతో లైంగిక సంబంధం తద్వారా వ్యాది వ్యాప్తి చెందుతుందన్నారు. యువకులు క్షణిక సుఖాల కోసం జీవితాన్ని పాడు చేసుకోవద్దన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని వ్యాది సంక్రమిస్తే మందులు వాడాలని, పౌష్టిక ఆహారిన్న తీసుకోవాలని తెలిపారు. హెచ్ఐవి ఉన్న వారి పట్ల చిన్నచూపుతో చూడొద్దని అలా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలతో పాటు రూ.2లక్షలు లేదా 2సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్లు సంధ్య, విజయ, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ ఎంపీ సీటు కోసం కుంజా ధరఖాస్తు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి టిక్కెట్ కొరకు భద్రాచలం డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు కుంజా శ్రీనివాస్ శనివారం గాంధీభవన్‌లో ధరఖాస్తు చేసుకున్నారు. 2009 పార్లమెంట్ ఎన్నికల్లో మహా కూటమి నుండి సీపీఐ తరుపున కుంజా శ్రీనివాస్ మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల బరిలో పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో సుమారు 4లక్షల ఓట్లు ఆయనకు లభించాయి. ఈ సందర్భంగా కుంజా శ్రీనివాసరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అదిక సంఖ్యలో ఆదివాసీ ప్రజలు ఉన్నారని, గతంలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం తనకు ఉందని, కాంగ్రెస్ అధిష్టానం తనకు టిక్కెట్ కేటాయిస్తే తప్పకుండా మహబూబాబాద్ పార్లమెంట్ గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సమాజానికి అండగా ఉంటా

పెద్దవంగర,ఫిబ్రవరి3,ప్రభాతవార్త

క్రైస్తవ సమాజానికి అండగా ఉంటానని సెయింట్‌పాల్స్ అధినేత, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్ ఎంపి ఆనంద్‌కుమార్ అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ పాస్టర్ ఈ.వి థామస్ అధ్యక్షతన నిర్వహించిన ఫెలోషిప్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ క్రైస్తవులకు చేసిందేమి లేదన్నారు. వరంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా క్రైస్తవ సమాజం కోసం, కాంగ్రెస్ పార్టీ కోసం అనేక ఏండ్లుగా సమాజ సేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందిన సెయింట్‌పాల్స్ అధినేత, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్టిసెల్



కోఆర్డినేటర్ ఎంపి ఆనంద్‌కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ ఎంపి టికెట్ కేటాయించాలని క్రైస్తవులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కథ మార్టిన్ లూతన్, రెవ, గడ్డం ప్రతాప్, జలగం జాషువా, సుధాకర్, వెంకటరత్నం, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు

కేసముద్రంరూరల్, ఫిబ్రవరి3, ప్రభాతవార్త

మండలంలోని బేరువాడ గ్రామానికి గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్‌గా సేవలందించిన ముదిగిరి సాంబయ్యను పాఠశాల ఉపాధ్యాయ బృందం శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. సర్పంచ్‌గా ఉన్న సమయంలో పాఠశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు వెచ్చించి గ్రౌండ్‌లెవల్,



కాంపౌండ్‌వాల్ ఎత్తు పెంచారన్నారు. అదేవిధంగా మన ఊరు–మనబడి కార్యక్రమంలోపాల్గొని చేపట్టిన పనులను పూర్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.కృష్ణ, ఎం.రాజు, బి.శ్రీనివాస్, బి.వెంకన్న, శ్రీలత, శోభ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా విధులు నిర్వహిస్తు మన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**-వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలి**

**-ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యచరణ రూపొందించాలి**

**-ఉపాధిహామి కింద మంజూరు చేసిన పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలి**

**- ర్రాష్ట పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

పకడ్బదీగా విధులు నిర్వహిస్తూ మన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రాభోయే వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో త్రాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీగా కార్యచరణ అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి దనసరి అనసూయ(సీతక్క) అన్నారు. శనివారం ములుగు కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక అధికారులచే గ్రామపంచాయతీ పాలన ని ర్వాహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష స మావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్లఉ పదవీ కాలం ముగిసినందు మళ్లీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధి కారిగా ని య మిం చాలని మంత్రి అన్నారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామంపై సంపూర్ణ బాధ్యత హక్కులు ఉంటా యని, రపత్యేక అధికారులు నూతన పం చాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్గి ంచుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్థ వంతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వాహణపై డ్రైవ్ నిర్వహిం చాలని, ప్రజలకు యువతను మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామ సభ నిర్వహించాలని పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించాలని మంత్రి సూచించారు. మేడారం జాతరలో ప్లాస్టిక్‌ను నివారించాలని అదేవిధంగా భక్తులు సైతం జాతరకు ప్లాస్టిక్ వస్తువులు తీసుకురావద్దని వినియోగించుకోకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాభోయే వేసవి కాలం దృష్టా ప్రత్యేకాధికారులు త్రాగునీటి సరఫరాపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డివో శ్రీనివాస్‌కుమార్, డిపివో జగదీశ్వర్, జెడ్పిసీఈవో వెంకటేశ్వర్‌రావు, ఈఈ.శంకరయ్య, మిషన్‌భగీరథ అధికారుల, అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా అధికారులు, ఎంఆర్ఇఓలు ఎంపిడివోలు పాల్గొన్నారు.

## దత్తాయిపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోతస్వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిద వేషధారణలతో నృత్యాలు చేసి వారి ప్రతిభను చాటుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మాజీ సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్ శర్మ, మాజీ ఉపసర్పంచులు ఎరుకల వెంకటేష్ గౌడ్, గొప్ప సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపీ టికెట్ కోసం జనగాం ఉపేందర్ రెడ్డి దరఖాస్తు

ఆలేరు ప్రభాతవార్త:



భువనగిరి ఎంపీ టికెట్ కోసం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శనివారం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలు అధికారంలో లేకపోయినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, అందుకు నాకు అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు పాత్ర పోషించానాని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లల మరి శంకరయ్య, గాజుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆర్ధికసాయం

పెద్దవంగర,ఫిబ్రవరి3,ప్రభాతవార్త



మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన పాక వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఐదవరోజు కార్యక్రమం సందర్భంగా శనివారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్ధికసాయం చేశారు. అర్హత కలిగి ప్రభుత్వ సంక్షేమ పథకం వారి కుటుంబానికి అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు స్వామి, చరణ్, శ్రీను, శ్యామ్, రాజు, అనిల్, అరుణ్‌కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్దదంపతుల కుమారులకు కౌన్సిలింగ్

ఇనుగుర్తి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఆర్డీఓ ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ తోట సూర్యనారాయణ మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన గుండా వెంకన్నసాలమ్మ వృద్ద దంపతుల కుమారులను పిలిపించి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇచ్చారు.బుధవారం రోజు మీ తల్లితండ్రులైన అ వృద్ద దంపతులకు మీ ఊరిలో ఉండటానికి ఇల్లు ఏర్పాటు చేయాలని,లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

వలిగొండ, ప్రభాతవార్త :

పట్టణంలోని సాయినగర్‌లో నివాసం తండ్రి, ఇద్దరు కొడుకులు, తండ్రి రంగరాజు, మధుసూదన్ (85), రంగరాజు, వేణుగోపాల్, రంగరాజు, ఆనంద్‌కుమార్ ఉంటున్నారు. శుక్రవారం రాత్రి చిన్నకుమార్ ఆనందర్ (49) అనుమానస్థితిలో మృతిచెందాడు. వాంటింగ్ చేసుకుని మృతిచెందాడు భార్య రంగరాజు, శిరీష వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్డర్ నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి , అనంతరం కుటుంబసభ్యులు అందించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డీ.మహేందర్‌లాల్ అన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్ధిక సహాయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండలంలోని కొరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగుల రామకృష్ణయ్య ప్రమాదవశాత్తు చింతచెట్టు పైనుంచి జారిపడి మృతి చెందగా వారి కుటుంబాన్ని గ్రామ మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధనేత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎసన గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడుబిందెల సైదులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, పోతిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యాయతి రాజు, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, ఎరుకల రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య భవన సముదాయ నిర్మాణ పనుల అడ్డగింత

## గిరిజన కుటుంబాలతో మాట్లాడిన ఆర్డీఓ అలివేలు

## ప్రత్యామ్నాయం చూపితేనే అంగీకరిస్తామన్న గిరిజనులు



*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఏకలవ్య ఆదర్శ పాఠశాల భవన సముదాయ నిర్మాణ పనుల వ్యవహారం మరోమారు వివాదాస్పదమైంది. పాఠశాల భవన సముదాయ నిర్మాణం కొరకు భూసేకరణ ప్రారంభించిననాటి నుండి మొదలైన ఈ వివాదం అధికారులకు తలనొప్పిగా మారింది. గత అనేక సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడంపై అక్కడి గిరిజన కుటుంబాలు అనేక సందర్భాల్లో ఆందోళనకు దిగాయి. ఈ వ్యవహారంపై కోర్టులను ఆశ్రయించిన క్రమంలో కోర్టు తీర్పులు కూడా ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చాయని చెప్పిన అధికారులు స్థలానికి హద్దులు నిర్ధారించి సంబంధిత శాఖ అధికారులకు అప్పగించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ స్థలంలో భవన సముదాయ నిర్మాణం కొరకు అప్పటి మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ల చేతుల మీదుగా శంఖుస్థాపన కూడా చేసారు. ఆ సమయంలో కూడా గిరిజన కుటుంబాలు అధికారులతో, ప్రజాప్రతినిధులతో గొడవకు దిగాయి. ఆ తర్వాత భవన సముదాయ నిర్మాణానికి రూ.35 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం టెండర్లు పిలవగా గ్లోబల్ ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఈ పనుల భాధ్యతను తీసుకుంది. ఈ క్రమంలో వారం రోజుల క్రితం కంపెనీ ప్రతినిధులు నిర్మాణ పనులు ప్రారంభించే దిశగా సైట్‌కు చేరుకోగా నిర్మాణ పనులు చేపట్టేందుకు గిరిజనులు అభ్యంతరం చెప్పారు. తిరిగి ఈనెల 2న కూడా కాంట్రాక్ట్ కంపెనీవారు భూమి చదను చేయించేందుకు యంత్రాలతో సైట్‌కు వెళ్లిన క్రమంలో వారిని గిరిజనులు అడ్డుకున్నారు. దీంతో శనివారం స్థానిక తహసిల్దార్ అశోక్‌కుమార్, డిటి కోమలలు పోలీసులను వెంట పెట్టుకొని సైట్ వద్దకు వెళ్లి గిరిజనులతో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేసారు. ఈ లోగా ఆర్డీఓ అలివేలు కూడా అక్కడికి చేరుకొని గిరిజన కుటుంబాలతో మాట్లాడారు. అభివృద్ధి పనులకు ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగిందని, పనులను అడ్డుకోవడం సరికాదని వారిని వారించే ప్రయత్నం చేసారు. ఈ భూమికి ప్రత్యామ్నాయంగా వేరే చోట తమకు భూములు కేటాయిస్తేనే తాము ఇక్కడ నిర్మాణాలకు అంగీకరిస్తామని, లేకుంటే తమ ప్రాణాలు తీసుకోవడానికైనా సిద్దంగా ఉన్నామని ఆర్డీఓను వేడుకున్నారు. మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్‌కు కూడా తమ గోడు వెళ్లబోసుకోగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో సీన్ కలక్టరేట్‌కు మారింది. కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులు, ఏకలవ్య అధికారులు, తహసిల్దార్‌ను కలక్టరేట్‌కు రమ్మని చెప్పి ఆర్డీఓ వెళ్లిపోయారు. గిరిజన కుటుంబాల వారు తాము కూడా కలక్టరేట్‌కు వస్తామని మానుకోట వెళ్లారు. అయితే శనివారం జిల్లా కలెక్టర్ బిజీగా ఉండడంతో వీరంతా ఆయనను కలవలేకపోయినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు మాత్రం సోమవారం నుండి తమ పనులు ప్రారంభిస్తామని, ఇప్పటికే ఆలసయం అయిందని చెప్పడం గమనార్హం.

# చిలకలగుట్ట వెంకన్న జాతర పునరుద్ధరణపై దృష్టి

*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి-రాజనపల్లి రహదారి పక్కన ఉన్న చిలకలగుట్టపై వెలిసిన వేంకటేశ్వరస్వామి జాతరకు పూర్వ వైభవం తెచ్చే దిశగా చర్యలకు ఉపక్రమిస్తున్నారు. స్వయంభూగా వెలిసిన వేంకటేశ్వరస్వామికి గతంలో నిత్య పూజలు జరిగేవని, భక్తులు కూడా పెద్దెత్తున వెళ్లి స్వామిని దర్శించుకునేవారని, ఆ తర్వాత క్రమంగా అది నిరాదరణకు గురైందని ఈ ప్రాంతవాసులు చెపుతున్నారు. మండలంలోని బొల్లెపెల్లి, రాజనపల్లి, నాయకపల్లి గ్రామాల సరిహద్దుపై ఉన్న గుట్ట మీద ఒక సొరంగంలో స్వామివారు వెలిసినట్లుగా ఈ ప్రాంత వాసులు చెపుతున్నారు. నాయకపల్లి గ్రామానికి చెందన పానకాలస్వామి అనే పూజారి వేంకటేశ్వరస్వామికి దాదాపు 25 సంవత్సరాలు నిత్య పూజలు నిర్వహించారని, అతను మృతి చెందిన తర్వాత పూజలు నిలిచిపోగా అప్పటి నుండి భక్తులు ఎక్కువగా గుట్టపైకి వెళ్లడంలేదని తెలిసింది. ఈ క్రమంలో చిలకలగుట్ట వేంకటేశ్వరస్వామి జాతరకు ఈ మూడు గ్రామాల ప్రజల సహకారంతో పూర్వ వైభవం తేవాలనే సంకల్పంతో పూజారి గోవర్ధనం పానకాలస్వామి తనయుడు, అర్చక వృత్తిరీత్యా హైదారాబాద్‌లో ఉంటున్న మురళీధరస్వామి ముందుకొస్తున్నట్లు తెలిసింది. ఇందుకు వచ్చే శ్రావణ మాసంలో ముహూర్తం ఖరారు చేయనున్నట్లు తెలిసింది. ఈమేరకు శనివారం నాయకపల్లి గ్రామస్తులతో కలిసి స్వామివారు వెలసిన చిలకలగుట్ట వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మురళీధరస్వామి మాట్లాడుతూ



స్వయంభూగా వేంకటేశ్వరస్వామి వెలిసిన ఈ గుట్ట మీద తిరిగి పూజలు ప్రారంభించేందుకు చేసే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ఒకప్పుడు నిత్యపూజలతో కళకళలాడిన ఈ ప్రాంత చరిత్ర కాలగర్భంలో కలిసిపోకుండా చూడలన్న తపనతోనే ఈ కార్యానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. త్వరలో గ్రామస్తులతో సమావేశమై అవసరమైతే టిటిడి, ఎండోమెంట్ వారి సహకారం కూడా తీసుకొని జాతర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వచ్చే శ్రావణమాసంలో నాలుగు వారాలు కూడా బ్రహ్మోత్సవాలు, జాతర నిర్వహిస్తామని తెలిపారు.

# పార్కింగ్ ప్లేస్‌గా ఆసుపత్రి ప్రాంగణం

*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

గూడూరులోని ప్రభుత్వ దవాఖానా ప్రాంగణం క్రమంగా వాహనాల పార్కింగ్ ప్లేస్‌గా మారుతోంది. స్థానిక సిహెచ్‌సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హోమియో డిస్పెన్సరీ ముందు ఉన్న ఖాళీ స్థలంలో వాహనదారులు తమ వాహనాలను దర్జాగా పార్కింగ్ చేసి వెళుతున్నారు. సిహెచ్‌సి భవనానికి ముందు వైపు ఉన్న ఖాళీ స్థలంలో కూడా ప్రయాణాలకు బస్సుల్లో వెళ్లేవారు తమ వాహనాలను పార్క్ చేసి పోతున్నారు. పార్క్ చేసిన వాహనాల నుండి పెట్రోల్ దొంగిలించిన సంఘటనలు బయటకొచ్చిన విషయం కూడా తెలిసిందే. బస్టాండ్ దగ్గరగా ఈ ఆసుపత్రి ఉండడంతో బస్సుల్లో వెళ్లే వారితో పాటు స్థానికంగా వివిధ పనుల కొరకు వచ్చివారు కూడా తమ వాహనాలను ఆసుపత్రి ప్రాంగణంలో పెట్టి వెళ్లి పనులు చూసుకుంటున్నారు. ప్రధానంగా హోమియో డిస్పెన్సరీ ముందు ఉన్న ఖాళీ స్థలంలో గత సంవత్సరం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కొన్ని ఔషధ మొక్కలు నాటి పెంచుతున్నారు. ఈ ప్రాంగణం చుట్టు పెన్సింగ్ లేదా ప్రహరీ లేకపోవడంతో మొక్కల రక్షణ కొరకు కొన్ని రోజులు తాత్కాలికంగా చుట్టు తాడు కట్టి పెట్టారు. ఇప్పుడు అది కూడా లేకుండా పోయింది. ఎవరు



అభ్యంతరం చెప్పకపోవడంతో వాహనదారులు ఈ స్థలంలో తమ వాహనాలు పార్క్ చేసి వెళుతున్నారు. దీని వల్ల ఆసుపత్రికి వచ్చే వారు, వైద్యులు, సిబ్బంది తమ వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉంది. ఆసుపత్రివర్గాలు దీనిని నివారించాల్సిన అవసరం ఉందని, ఇది పూర్తిగా పార్కింగ్ ప్లేస్‌గా వాహనదారులు మార్చుకోకముందే చర్యలు తీసుకోవాలని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




# బిఆర్ఎస్ వార్డు సభ్యులకు సన్మానం

*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*



గూడూరు మేజర్ గ్రామపంచాయతిలో తమ పదవీకాలం పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ వార్డు సభ్యులకు ఆ పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో శనివారం ఘన సన్మానం చేసారు. ఈమేరకు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ వేడుక నిర్వహించారు. గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని 1, 2వ వార్డు సభ్యులుగా కొనసాగి ఈనెల 1తో తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న మాలోతు పద్మరాజారాం, దోమ రాణిసారయ్యలను పట్టణ కమిటీ అధ్యక్షుడు చీదురు వెంకన్న ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్‌తో పాటు నాయకులు వాంకుడోతు కటార్‌సింగ్, కాల్సాని వేణుమాధవరెడ్డి, ఎదునూరు వెంకన్న, బోడ ఎల్లయ్య, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

మండలంలోని నాయకపల్లి గ్రామానికి చెందిన సువర్ణపు రజిత ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను శనివారం బిఎస్‌పి నాయకులు పరామర్శించారు. రజిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, పార్లమెంట్ ఇంచార్జి రవీందర్‌నాయక్, జిల్లా ఇంచార్జి దార ప్రసాద్‌రావుతో పాటు ఉపేందర్, దయానంద్, శ్రీను, భిక్షం పాల్గొన్నారు.


# మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

*కేసముద్రంరూరల్, ఫిబ్రవరి3, ప్రభాతవార్త*

మండలంలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన చిన్నవెంకన్న పెగు క్యాన్సర్‌తో మరణిచంగా విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ బాధ్యులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్యగౌడ్ శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి ఒక క్వింటా బియ్యంతో పాటు నెలకు సరిపడా సరుకులను అందజేశారు. వెంకన్న పిల్లలకు విద్యభ్యాసంలో ఎటువంటి అవసరం ఉన్నా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గందసిరి వెంకన్న, కెజికెఎస్ మండల అధ్యక్షుడు బబ్బూరి ఉప్పలయ్య, గోపా సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్..!





**మొదటి పేజి తరువాయి**

షాక్‌లు తగులు తున్నాయి.. ఆ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, డీసీబీసీ అధ్యక్షులు, జడ్పీ, మున్సిపల్ చైర్మన్లు వైదొలగుతున్నారు. ఇందులో అధిక శాతం మంది కాంగ్రెస్‌పార్టీలోకి చేరు తున్నారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ డిప్యూటీ సీఎం, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బీఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేశారు. ఈమేరకు తన రాజీనామా లేఖను శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పంపించారు. గత అసెంబ్లీ ఎన్నికల వరకు ఆయన స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. మరోసారి అక్కడి నుంచి టికెట్‌ను ఆశించారు. కానీ ఆయన స్థానంలో మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి ఆ స్థానాన్ని కట్టబెట్టారు. ఈ నిర్ణయంపై రాజయ్య మొదట్లో కొంత అసంతృప్తి వ్యక్తంచేసినా తరువాత పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పనిచేశారు. రాజయ్య బీఆర్ఎస్‌పార్టీలో మొదట డిప్యూటీ సీఎంగా సేవలు అందించారు. ఐతే కొంత కాలం తరువాత ఆయన పదవిని కోల్పో యారు. దీంతో అప్పట్లో రాజకీయంగా చర్చనీ యాంశంగా మారింది. కానీ ఎమ్మెల్యేగా తన నియోజ కవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించారు. బీఆర్ఎస్‌పార్టీ తిరిగి అధికా రంలోకి రాకపోవడంతోపాటు ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసినప్పటికీ ఇప్పట్లో మరే పదవీ దక్కే అవకాశం లేకపోవడంతో ఆయన పార్టీని వీడేందుకు మొగ్గుచూపారు. ఆదిశగానే పార్టీ అధినేత కేసీఆర్‌కు తన రాజీనామా లేఖను పంపించారు. వాస్తవానికి గత ఆరునెలలుగా తాను మానసిక క్షోభ అనుభవిస్తున్నట్లు, టికెట్ దక్కకున్నా పార్టీకి విధేయుడిగా ఉన్నా అధిష్టానం నుంచి మాత్రం స్పందన కరువైందని, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కకపోయినా పార్టీలో కొనసాగిన రాజయ్య పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నాననే సంకేతాలు అధిష్టానానికి పంపారు. ఐతే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఆయనకు టికెట్ కేటాయించేందుకు అధిష్టానం సుముఖంగా లేదని తెలిసి ఇక పార్టీకి గుడ్‌బై చెప్పడమే సరైన నిర్ణయం అని భావించి పార్టీ మార్పుకు సిద్ధమైనట్లు సమాచారం. కాగా, గురువారం మధ్యాహ్నం తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ దీప్‌దాస్ మున్షి ని మాజీ ఎమ్మెల్యే రాజయ్య కలిసినట్లు సమాచారం. అదేవిధంగా ఈనెల 10వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి..

## -వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క

*చిట్యాల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*



వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి నివా రణకు ముందస్తు చర్యలు చేప ట్టాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దాసరి అనసూ య(సీతక్క) అధికా రులను ఆదేశించారు. ఈ మేరకు తాసీల్దార్ కార్యాల యంలో శనివారం వీడియో కాన్ఫరెన్స్‌లో స్పెషల్ ఆఫీసర్‌లతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వ హించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారంటీల పథకాలను రూపొందించి అమలు పరుస్తుందని పేర్కో న్నారు. గ్రామాలలో ఎలాంటి నీటి కొరత లేకుండా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లను చేయాలని సూచించారు. పథకాల అమలు కోసం అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్ర మంలో మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, తాసీల్దార్ సుమన్, ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్‌ప్లాన్‌ను పకడ్బందీగా రూపొందించాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త*

వేసవి ఎద్దడి దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ్య(సీతక్క) అధికారులను ఆదేశించారు. శనివారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళిక చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు అవగాహన కార్యక్రమం చేపట్టి పారిశుద్ధ్యం, నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ గ్రామాలలో నీటి కొరత రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ రహిత సమాజాభివృద్ధికి కృషిచేయాలన్నారు. జాతరలలో భక్తులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్డర్‌లు ఇవ్వాలన్నారు. రోడ్లు పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలు నాటించడం, నర్సరీల నిర్వహణ జరుగాలన్నారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ వివరిస్తూ ప్రత్యేక అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించి త్రాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిషన్ భగీరథ, పంచాయతీ శాఖలలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యమ్నాయ వనరుల



ద్వారా నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేపట్టి గ్రామాలను చైతన్యపరుస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో, జెడ్పిసీఈవో రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి హరిప్రసాద్, ఇంజనీరింగ్ అధికారి సురేష్, మిషన్ భగీరధ అధికారులు సురేందర్, కృష్ణారెడ్డి, మమిళ శిశుసంక్షేమ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ రాణి కల్వకుంట్ల కవిత

**మొదటి పేజి తరువాయి**



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ రాణిగా పేరుగాంచారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. వరంగల్ ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రియాంక గాంధీపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా తీవ్రంగా స్పందించారు. భద్రాద్రి శ్రీరాములు వారి కల్యాణానికి కేటీఆర్ కొడుకు హిమాన్షు పట్టు వస్త్రాలను ఏ హోదాలో సమర్పించాడో కవిత సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. లిక్కర్ కేసులో బీజేపీ వాళ్ల కాళ్లు పట్టుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈడీలు ప్రశ్నిస్తే ఢిల్లీకి వెళ్లి మహిళా బిలంటూ ఆమె నాటాకాలు ఆడారని ఆరోపించారు. దమ్ముంటే నిజామాబాద్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. కల్వకుంట్ల కుటుంబం, బీఆర్ఎస్ నేతలు ప్రజల సోమ్మును అప్పనంగా దోచుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై చిల్లర విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వ ఎమ్మెల్యేలు కబ్జాలకు, రౌడీయిజానికే పరిమితమయ్యారని ఆరోపించారు.

# హైకోర్టు జడ్జి శ్రీనివాసరావుకు స్వాగతం పలికిన కలెక్టర్

*జనగామ టౌన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :*

తెలంగాణ హైకోర్టు జడ్జి, జనగామ జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ జె.శ్రీనివాసరావు జనగామ జిల్లాలో పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథిగృహంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డీసీపీ పి.సీతారాం, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. పాలకుర్తి సందర్శించిన అనంతరం జనగామ కోర్టులో ఉన్న న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు జిల్లాలోని సబ్‌జైల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్న ఖైదీలను భోజనం, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఒకసారి చేసిన తప్పు మరొకసారి చేయవద్దని, దీని వల్ల మీ కుటుంబం కష్టాల పాలవుతుందని పేర్కొన్నారు. ఖైదీలకు ఎలాంటి సమస్యలు ఉన్నా జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, సెక్రటరీలకు తెలియచేయాల్సిందిగా కోరారు. అలాగే జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం జ్యుడిషియల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అలాగే సత్వరమే కేసుల డిస్పోసల్‌కు తగు సూచనలు





చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రధాన న్యాయమూర్తి డి.రవీందర్‌శర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రధాన న్యాయమూర్తి డి.రవీందర్‌శర్మ, సీనియర్‌సివిల్ న్యాయమూర్తి సి.విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఈ.సుచరిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.భిక్షపతి, ఎం.స్టీవెన్, ఆర్డీవో రామ్మూర్తి, న్యాయాధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు

# బాధ్యతాయుతంగా పన్నులు చెల్లించాలి

## -అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్

*జనగామ టౌన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :*

బాధ్యతా యుతంగ ఇంటి, నల్లా పన్నులు చెల్లించాలని అదనపు కలెక్టర్‌పర్మర్ పింకేశ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని పురపాలకసంఘ కార్యాలయ సమావేశ మందిరంలో ఇంటి, నల్లా ఇతర పన్నులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో 32శాతం పన్నులు వసూలు అయ్యాయన్నారు. ట్రేడ్ లైసెన్స్‌పై వ్యాపారులకు అవగాహన కల్పించి ప్రతీ ఒక్కరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధిలో తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# మినీ అంగన్‌వాడీ టీచర్లకు మెయిన్ టీచర్లుగా ఉత్వర్వులు అందించిన సీతక్క

*ములుగు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :*

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లాలో మినీ అంగన్‌వాడీ టీచర్లకు మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అంగన్‌వాడీ టీచర్స్ ములుగు జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, అంగన్‌వాడీ టీచర్స్ ప్రియాంక, రమ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

